RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY    తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 209 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | గురువారం, ఫిబ్రవరి, 12, 2026 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 209 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Thursday, February,12, 2026 | PAGES : 8 RS : 4 /- |




## వందేమాతర గీతం ఇక

# తప్పనిసరి

**జగనణమన కంటే ముందే వందేమాతరం ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రం**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి11: అన్ని ప్రభుత్వ కార్యక్రమాలు, పాఠశాలల్లో ఇక నుంచి జాతీయ గీతం జనగణమన కంటే ముందుగా జాతీయ గేయం వందేమాతరం ఆలపించడాన్ని కేంద్రం తప్పనిసరి చేసింది. ఈ మేరకు బుధవారం కేంద్ర హోంమంత్రిత్వ శాఖ కొత్త నిబంధలను అమల్లోకి తెచ్చింది. వందేమాతరం ఆలపిస్తున్న సమయంలో అందరూ లేచి నిలబడాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.



## ముగిసిన మున్సిపల్ ఎన్నికల

# పోలింగ్

**సాయంత్రం క్యూలో ఉన్న వారికి ఓటింగ్ అవకాశం**

**చెదురుమొదురు ఘటనలు మినహా ప్రశాంతం**

**హైదరాబాద్,ఫిబ్రవరి11,తెలంగాణ దిశ :** చెదురుమొదురు ఘటనలు మినహా తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ముగిసింది. సాయంత్రం 5 గంటల లోపు క్యూలో నిలుచున్న వారికి మాత్రమే అధికారులు ఓటు వేసే అవకాశం ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా 7 కార్పొరేషన్లు, 116 మున్ని పాలిటీలకు పోలింగ్ పూర్తయింది. రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడా చెదురుమదురు ఘటనలు మిన హా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఈ నెల 13న ఓట్లు లెక్కింపు ఉంటుందని, 16న కా ర్పొరేషన్ల మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీల చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ఉంటుందని అధికారులు తెలిపారు. తుది ఓటింగ్ శాతం రాత్రికి వెల్లడి కానుంది.

ఎన్నికల బరిలో ఉన్నవారి అదృష్టం ఈనెల 13న తేలబోతుంది. ఈ నెల 13న ఉదయం 8 గంటలకు 136 కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక ఉంటుంది.:ఉదయం 7 గంటలకే ప్రారంభమైన ఓటింగ్ పక్రియ, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. అక్కడక్కడా స్వల్ప ఉద్రిక్తతలు మినహా రాష్ట్రవ్యాప్తంగా ఓటర్లు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో వేచి ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు. రద్దీ ఎక్కువగా ఉన్న చోట టోకెన్లు జారీ చేసి ఓటింగ్ నిర్వహిస్తున్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులను సీల్ చేస్తారు. పోలీసుల భారీ భద్రత నడుమ వీటిని నిర్దేశించిన స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. మధ్యాహ్నం3 గంటల సమయానికే దాదాపు 62శాతం పైగా పోలింగ్ నమోదైంది. మున్సిపాలిటీల్లో ఓటింగ్ శాతం కార్పొరేషన్ల కంటే మెరుగ్గా ఉన్నట్లు ప్రాథమిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఎన్నికలను ప్రధాన పార్టీలన్నీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.



## టాయ్‌లెట్ పేపర్ కన్నా నీచంగా

# వాడేసారు

**- అనవసర యుద్ధాల్లోకి మమ్మలను లాగారు**

**- అఫ్ఘాన్ వ్యతిరేక యుద్ధంలో పాల్గొనడంతో తీరని నష్టం**

**-అమెరికా తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించి పాక్ రక్షణ మంత్రి**

ఇస్లామాబాద్,ఫిబ్రవరి11 : ఒక దేశానికి ఇంత కంటే అవమానం ఏముంటుందీ.. ప్రతి దానికీ అడుక్కోవటం మొదలైతే ఇంత కన్నా విలువ ఎవరిస్తారు.. పక్క దేశంపై ఏడుపులు, పెడబొబ్బలు.. దాడులు.. కుట్రలు, విధ్వంసంతో నిత్యంహింసతో బతికే దేశానికి ఇంతకంటే గౌర వం ఎవరిస్తారు.. ఇవన్నీ మన పక్కనే ఉన్న పాకిస్తాన్ దేశం గురించే.. పాకిస్తాన్ దేశాన్ని టాయిలెట్ పేపర్ కంటే నీచంగా.. నీచాతి నీచంగా చూ స్తున్నారని స్వయానారక్షణమంత్రి వాపోయా రు.స్వయంగా పాక్ పార్లమెంట్‌లో ఏడుస్తూ చెప్పిన మాటలు.. పాకిస్తాన్ దేశం గౌరవం అమెరికా దగ్గర ఎలాఉంది అంటే.. టాయిలెట్ పేపర్.. టిష్యూ పేపర్ కంటే నీచంగాఉందంటూ ఆయనమాట్లాడిన మాటలుఇప్పుడు వైరల్ అయ్యాయి.



## కరీంనగర్‌లో ఓటేసిన..

# బండి దంపతులు

**ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్‌కు చిత్తశుద్ధి లేదని వ్యాఖ్య**

**కెసిఆర్‌పై చర్యలకు వెనకాడుతున్నారని విమర్శ**

**కరీంనగర్,తెలంగాణ దిశ :**మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా జ్యోతినగర్ ఎస్ఆర్ హైస్కూల్లో కుటుంబ సభ్యులతో కలిసి కేంద్రమంత్రి బండి సంజయ్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బండి సంజయ్ మరోసారి విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ఎవరు చేస్తున్నారో సీఎం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై రేవంత్ రెడ్డివి ఊకదంపుడు ప్రసంగాలు మాత్రమే అని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు రేవంత్ భయపడుతున్నారా? కేసీఆర్ కుటుంబంపై చర్యలు తీసుకోరా? అని మంత్రి ప్రశ్నించారు.అంతేకాకుండా.. రేవంత్ రెడ్డికి రాజకీయాల మీద ఉన్న శ్రద్ధ.. రైతులపై లేదని బండి సంజయ్ వ్యాఖ్యానించారు.




## మహాశివరాత్రికి ఆర్టీసీ

# ప్రత్యేక బస్సులు

**43 శైవక్షేత్రాలకు 2,243 స్పెషల్ సర్వీసులు**

**శ్రీశైలం, వేములవాడ, ఏడుపాయల తదితర క్షేత్రాలకు**


**హైదరాబాద్,తెలంగాణ దిశ:**మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ ఆర్టీసీ రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. శివరాత్రి సందర్భంగా వివిధ శైవక్షేత్రాలకు వెళ్లే భక్తులకు రవాణాపరంగా ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆర్టీసీ అన్ని ఏర్పాట్లు చేసింది. భక్తుల సౌకర్యార్థం రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి 43 శైవక్షేత్రాలకు 2,243 స్పెషల్ బస్సులను నడపాలని నిర్ణయించింది. ఈ నెల 15న మహా శివరాత్రి పండుగ ఉండటంతో.. ఈనెల 14 నుంచి 16 వరకు ఈ ప్రత్యేక బస్సుల ను నడపనున్నారు. ప్రధానంగా శ్రీశైలానికి 781, వేములవాడకు 416, ఏడుపాయలకు 249, కీసరగుట్టకు 326, వేలాలకు 127, కాళేశ్వరానికి 71 స్పెషల్ సర్వీసులు నడవనున్నాయి. అదేవిధంగా కొమురవెల్లి, అలంపూర్, ఉమామహేశ్వరం, పాలకుర్తి, రామప్ప, తదితర ఆలయాలకు 273 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్, జేబీఎస్, సీబీఎస్, ఐఎస్ సదన్, కేపీహెచ్‌బీ, బీహెచ్ఈఎల్ నుంచి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి.



## అసెంబ్లీలో సబ్జక్టుపై..

# అవగాహనతో రావాలి

**అమరావతి,తెలంగాణ దిశ :** వ్యక్తిగత కక్షల ప్రస్తావనకు అసెంబ్లీని వేదికగా చేసుకోవద్దని కూటమి ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు సూచించారు. సమస్యలను చర్చించి సిద్ధంగా ఉండాలన్నారు. సబ్జక్ట్‌పై ప్రిపేర్ రావాలని అన్నారు.ఎన్డీయే శాసనసభాపక్ష సమావేశం లో ఆయన మాట్లాడారు. 20 నెలలుగా కూటమి నేతల ఐక్యత కొనసాగుతోందని చెప్పారు.కింది స్థాయిలోనూ ఇదే పరిస్థితి ఉండాలన్నారు. జిల్లా స్థాయిలో 3 పార్టీల నేతలు సమావేశాలు పెట్టుకుంటూ ఐక్యత పెంచుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేల పనితీరుపై అసెంబ్లీ సమావేశాల సమయంలో మాట్లాడతా. 40 మందిని వ్యక్తిగతంగా పిలిపించుకుని మాట్లాడతా. ఆవు కథలు చెప్పడం మాని స్జబెక్ట్ ప్రిపేర్ అయి సభకు రావాలి. ఎవరేం మాట్లాడుతున్నారో నేనూ నోట్ చేసుకుంటా అని అన్నారు. అసెంబ్లీ జరుగుతున్నప్పుడు ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రతి ఒక్కరూ ఉండాలి. నేను కూడా రోజూ ఉదయం 11 గంటల నుంచి సెషన్ అయ్యే వరకూ అసెంబ్లీలో ఉంటా. సభలో మాట్లాడేది 5 కోట్ల మంది ప్రజలకు జవా బుదారీ అని గుర్తుపెట్టుకోవాలని చంద్రబాబు అన్నారు.




## ట్రయాంగిల్ ఫైట్ లో

# గెలుపు ఎవరిది

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల క్లైమాక్స్ మొదలైంది. పార్టీలు జారీ చేసిన బీ-ఫారాలు ఒకరికి దక్కితే, ఏళ్ల తరబడి పార్టీ కోసం పనిచేసిన తమను విస్మరించారంటూ పలువురు నేతలు స్వతంత్రులుగా జెండా ఎగురవేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 6,700 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నప్పటికీ, ఇంకా 12,900 మందికి పైగా అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఇందులో మెజారిటీ అభ్యర్థులు ప్రధాన పార్టీలకు చెందిన రెబల్స్ కావడం గమనార్హం. గెలుపు గుర్రాల కంటే, ప్రత్యర్థి గెలుపును అడ్డుకునే ఓట్ల చీలిక వ్యూహంతో వీరు ముందుకు వెళ్తుండటం పార్టీల గెలుపు అవకాశాలను దెబ్బతీసేలా ఉంది.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో రెబల్స్ సమస్య అత్యధికంగా కనిపిస్తోంది. ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో గెలుపు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని భావించిన ఆశావాహులు టికెట్ ఆశించారు. కానీ ఇటీవల ఇతర పార్టీల నుంచి చేరిన వారికి ప్రాధాన్యత ఇవ్వడంపై పాత క్యాడర్ భగ్గుమంటోంది. ఉదాహరణకు జగిత్యాలలో సీనియర్ నేత జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మధ్య టికెట్ల కేటాయింపు వివాదం రచ్చకెక్కింది. ఇలాంటి పరిస్థితులే మెదక్, గద్వాల వంటి చోట్ల కూడా కనిపిస్తున్నాయి.



## మూసీ ప్రాజెక్టులో

# కీలక అడుగు

**భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్..**

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టులో కీలక పరిణామం చోటుచేసుకుంది. మూసీ అభివృద్ధికి భూసేకరణ పక్రి యను రాష్ట్ర ప్రభుత్వం అధికారికం గా ప్రారంభించింది. ఈ మేరకు మూసీ రివర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది. దీని ప్రకారం ఫేజ్ ఏ1లో హిమాయత్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 9.2 కిలోమీటర్లు, ఫేజ్ ఏ2లో ఉస్మాన్ సాగర్ నుంచి గాంధీ సరోవర్ వరకు 11.8 కిలోమీటర్ల పరిధిలో అధికారులు భూసేకరణ చర్యలు చేపట్టనున్నారు హైదరాబాద్, గోల్కొండ మండలం, రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలో భూముల సేకరణ కోసం నోటిఫికేషన్ జారీ చేశారు. సుమారు 50 ఎకరాలకు పైగా భూమి సేకరించేందుకు పక్రియ ప్రారంభమైంది. భూ యజమానులకు మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం అందించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది.

# పోలింగ్ సరళిని పరిశీలించిన అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11, (తెలంగాణ దిశ) :** మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని మూడుచింతలపల్లి, ఆలియాబాదు, ఎల్లంపేట్ మున్సిపాలిటీ లలోని పోలింగ్ బూతులలో పోలింగ్ ప్రక్రియను సాధారణ ఎన్నికల పరిశీలకులు నిర్మల కాంతి వెస్లీతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి పరిశీలించారు. బుధవారం మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఆలియాబాదులోని జిల్లా పరిషత్ హైస్కూల్, మూడుచింతలపల్లి లోని జగన్ గూడ లో గల జిల్లా పరిషత్ హై స్కూల్, ఎల్లంపేట్ మున్సిపాలిటిలోని రాజబొల్లారం ప్రభుత్వ ప్రైమరీ స్కూల్ లలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూతులలో నిర్వహిస్తున్న ఓటింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్, పరిశీలకులు తనిఖీ చేసారు. బూతులలో పోలింగ్ విధానాన్ని పరిశీలించి ఇప్పటివరకు ఎంత మంది ఓటు వేసారని ప్రిసైడింగ్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు.



పోలింగ్ బూతులలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసారా అని, వీల్ ఛైర్,వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఓటు వేయడానికి వీల్ ఛైర్ లో వచ్చిన వృద్ధురాలితో మీ పేరు ఏమిటి, ఎంత వయసు అని కలెక్టర్ అడుగగా, తన పేరు కిష్టమ్మ, తన వయసు 65 సంవత్సరాలని ఓటు వేయడానికి వచ్చానని ఆనందంగా తెలియజేసింది.

# మేడ్చల్ జిల్లాలో 83.99 శాతం పోలింగ్

**మేడ్చల్జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 11,(తెలంగాణ దిశ):** మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా బుధవారం జిల్లాలోని మూడు మున్సిపా లిటీ పరిధిలో 83.99 శాతం పోలింగ్ జరిగింది. ఇందులో భాగంగా అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 79.62, మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో 89.07, ఎల్లంపేట మున్సిపాలిటీలో 83.99 పోలింగ్ శాతం నమోదయింది. చిన్న చిన్న సంఘటన పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. అదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులు, మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులు, ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డులకు ఎన్నికలు జరిగాయి.



మొత్తం మూడు మున్సిపాలిటీలలో 55426 మంది తమ ఓటు హక్కును నమోదు చేసుకున్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికలు

## - 83.99 శాతం పోలింగ్ నమోదు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 11,(తెలంగాణ దిశ) :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఎల్లంపేట, మూడు చింతలపల్లి, అలియాబాద్ మున్సిపాలిటీల్లో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఎన్నికల్లో రికార్డు స్థాయిలో 83.99 శాతం పోలింగ్ నమోదైందని జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా, ప్రశాంత వాతావరణంలో పోలింగ్ విజయవంతంగా నిర్వహించామని కలెక్టర్ పేర్కొన్నారు. పోలింగ్ ముగిసినఅనంతరం బ్యాలెట్ బాక్స్‌లను కట్టుదిట్టమైన భద్రతాఏర్పాట్ల మధ్య స్ట్రాంగ్ రూములకు తరలించారు. సాధారణ ఎన్నికల పరిశీలకులు నిర్మల కాంతి వెస్లీతో కలిసి జిల్లా కలెక్టర్ మనుచౌదరి పర్యవేక్షణలో బ్యాలెట్ బాక్స్‌లను భద్రపరిచారు. ఈ సందర్భంగా ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించిన ఎన్నికల సిబ్బంది, పోలీస్ సిబ్బందికి కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

# జిఎంఎంసి కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన వినయ్ కృష్ణారెడ్డి



**తార్నాక, ఫిబ్రవరి 11, (తెలంగాణ దిశ) :** గ్రేటర్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ (జిఎంఎంసి)కమిషనర్ గా బుధవారం వినయ్ కృష్ణారెడ్డి ఐఏఎస్ బాధ్యతలు స్వీకరించారు. తార్నాక లోని జిఎంఎంసి కార్యాలయంలో గ్రేటర్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పడిన తర్వాత తొలి మున్సిపల్ కమిషనర్ గా వినయ్ కృష్ణారెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు అన్ని రకాలుగా అందుబాటులో ఉండి, అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్యూబాలో ఆందోళనలు

## - వెనిజులా కోసం త్యాగాలకు సిద్ధం
## - క్యూబా అధ్యక్షుడు డియాజ్ కానెల్

హవానా : అమెరికా దుర్మార్గానికి వ్యతిరేకంగా క్యూబాలో ఆందోళనలు రెత్తాయి. అమెరికా రాయబార కార్యాలయం వద్ద ఆదివారం జరిగిన నిరసన కార్యక్రమంలో స్వయంగా ఆ దేశ అధ్యక్షుడు మిగ్యుల్ డియాజ్ కానెల్ పాల్గొని మాట్లాడారు. వెనిజులా మా మిత్ర దేశమని క్యూబన్ల మద్దతు ఉంటుందని తెలిపారు. అమెరికా చేసింది అనాగరికమైన కిడ్నాప్ అని విమర్శించారు. ఇది ఉగ్రవాద చర్యగా పేర్కొన్నారు. అంతేకాదు గాజా స్ట్రిప్‌లో ఇజ్రాయెల్ జియోనిజం చేసిన నేరాలతో పోల్చదగినదని అమెరికాపై విరుచుకుపడ్డారు. వెనిజులాకు తమ మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు. వెనిజులా కోసం, క్యూబా కోసం త్యాగాలకు, మా రక్తాన్ని కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని డియాజ్ కానెల్ ప్రకటించారు.

అమెరికా అహంకార వ్యాఖ్యలు: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శనివారం మీడియాతో మాట్లాడుతూ క్యూబాను బెదిరించారు. క్యూబా అస్సలు బాగా లేదు అని, అది చాలా దారుణంగా విఫలమవుతున్న దేశం అని వ్యాఖ్యానించారు. అయితే, క్యూబాపై సైనిక చర్యను పరిశీలించడం లేదని, క్యూబా తనంతట తానుగా పతనం అవుతుండంటూ అహంకారంగా మాట్లాడారు. అలాగే క్యూబన్ వలసదారుల కుమారుడుగా చెప్పుకు తిరుగుతున్న విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో క్యూబా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.





నేను హవానాలో ఉండి, ప్రభుత్వంలో ఉంటే, చాలా ఆందోళన చెందుతానంటూ బెదిరించారు. అయితే ఈ వ్యాఖ్యలను క్యూబన్ ప్రభుత్వం ఖండించింది. త్యాగాలతో నిర్మించిన దేశం అగ్రరాజ్య బెదిరింపులకు లొంగిపోదని తెలిపింది..

ఆర్థిక వ్యవస్థపై ప్రభావం: అమెరికా ఆంక్షలతో క్యూబా ఆర్థికంగా కుదేలవుతుంది. మదురో కిడ్నాప్ ప్రభావం క్యూబాపై పడనుంది. వెనిజులా నుండి రాయితీపై సరఫరా అయ్యే చమురు క్యూబాకు అత్యంత కీలకం. ఈ చమురు దేశంలోని విద్యుత్ వ్యవస్థను నడపడానికి ఎంతోసహాయపడుతుంది. చమురు సరఫరా తగ్గడంతో క్యూబాలో విద్యుత్ కోతలు పెరిగాయి. గత 14 నెలల్లో డజనుకు పైగా దేశవ్యాప్త విద్యుత్ అంతరాయాలు సంభవించాయి. హవానాలో ఇంధన కొరత స్పష్టంగా కనిపిస్తోంది. వెనిజులా క్యూబాకు చాలా సహాయం చేసిందని, ఆర్థిక సమస్యలు పెరుగుతున్నా అమెరికా దాష్టికాలకు వ్యతిరేకంగా క్యూబా నిలిచిందని పలువురు విశ్లేషిస్తున్నారు.

# సీఎంవో లో షాడో లేడీ...?

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** సరిగ్గా కొద్ది రోజుల క్రితం ఇండస్ట్రీల భూములకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం హిల్ట్ పేరుతో ఒక పాలసీ తీసుకొచ్చింది. ప్రభుత్వం దీని గురించి ఇంకా అధికారికంగా ప్రకటించక ముందే..ఆ వ్యవహారం మొత్తం గులాబీ పార్టీ చేతుల్లోకి వెళ్లిపోయింది. ఏకంగా గులాబీ పార్టీ ఎమ్మెల్యేలు.. కేటీఆర్ హైదరాబాద్ నగరంలో ఉన్న పారిశ్రామిక వాడల్లోకి వెళ్లారు. అధికార కాంగ్రెస్ పార్టీ మీద ఎంత విషం చిమ్మాలో.. అంత చిమ్మేశారు.. దీంతో స్వయంగా ఐటీ శాఖ మంత్రి రంగంలోకి దిగాల్సి వచ్చింది. ఆ పాలసీ గురించి తాము మాట్లాడలేదని.. చర్చల దశలో ఉన్నాయని వ్యాఖ్యానించారు.హిల్ట్ పాలసీకి సంబంధించిన వ్యవహారం గులాబీ పార్టీకి చేరడానికి ప్రధానంగా ఇద్దరు అధికారులు కారణమని ప్రభుత్వం ఆలస్యంగా గుర్తించింది. ఆ తర్వాత వారిపై వేటు వేసింది. ఈ వ్యవహారంతో సెక్రటేరియట్ లో ఏం జరుగుతోంది.. సీఎం ఓలో ఏం జరుగుతోంది అనే చర్చ మొదలైంది. ప్రభుత్వ విధానాలు రహస్యంగా ఉండాల్సిన చోట ఇలా బహిర్గతం కావడం పట్ల చాలామంది ముక్కున వేలేసుకున్నారు. ఆ ఇద్దరు అధికారుల వ్యవహార శైలి తర్వాత సీఎంఓ లో తీసుకునే నిర్ణయాలు బయటికి వెళ్ళకుండా ప్రభుత్వం అత్యంత జాగ్రత్తగా వ్యవహరిస్తోంది.ఇప్పుడు తెలంగాణ సీఎంఓ గురించి ఓ సంచలన కథనం ప్రసారమైంది. దీనిని రాజ్ న్యూస్ అనే ఛానల్ ప్రసారం చేసింది. తెలంగాణ సీఎం ఓలో మాధవి అనే ఒక మేడం ఉన్నారట. ఆమె ఏం చెబితే సీఎం ఓలో అది జరుగుతుందట. అంతేకాదు తిరుపతిలో ఆమెకు విఐపి ప్రోటోకాల్ కూడా ఇప్పించారట. తెలంగాణ సీఎంఓ మొత్తాన్ని ఆమె శాసిస్తున్నారట. అనుకూలమైన అధికారులకు పోస్టింగులు కూడా ఆమె ఇప్పిస్తున్నారట. దీనికోసం భారీగానే వసూలు చేస్తున్నారట. పైగా ఆమెకు ప్రభుత్వంలో కీలకమైన నాయకుడి అండదండలు ఉన్నాయట.. అందువల్లే ఆమె ఏం చేసినా సరే సీఎం ఓలో చెల్లుబాటు అవుతోందట. వాస్తవానికి ఇలాంటి విషయాలను గులాబీ పార్టీ అనుకూల మీడియా లేదా ఆ పార్టీ మౌత్ పీస్ టెలికాస్ట్ చేయాలి. కానీ ఇంత నిగూఢమైన సమాచారాన్ని గులాబీ పార్టీ అనుకూల మీడియా సంపాదించలేకపోయింది. దాని కంటే ముందుగానే రాజ్ న్యూస్ లో ఈ వార్త ప్రసారమైంది. ఇది నిజమా? అని గ్రూక్ ను అడిగితే నిరాధారం అని చెప్పింది. అయితే ఇదే రాజు న్యూస్ పేరుతో తెలంగాణ భవన్లో గులాబీ పార్టీ అనుకూల ఛానల్ ప్రసారాలు చేసేది. ఆ తర్వాత కొంతకాలానికి టీ న్యూస్ ఏర్పాటయింది. ఇప్పుడు ఇదే గులాబీ పార్టీకి రాజ్ న్యూస్ ప్రసారం చేసే కథనాలు సోషల్ మీడియాలో పోస్టింగులు అయ్యాయి. ఈ ప్రకారం చూసుకుంటే టీ న్యూస్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టే విధంగా ప్రయత్నించడం లేదని అర్థమవుతోంది. మేడమ్‌సార్ మేడమ్‌అంతే!..తెలంగాణ సీఎంవోలోమేడమ్ మాధవి గారి హవా.. సీఎంవోలో ఆమె చెప్పిన పని జరగపోతే అంతే సంగతు లు.. తిరుపతిలో ఆమెకు వీఐపీ ప్రోటోకాల్ ఇప్పించింది ఎవరు?.. తెలంగాణ సీఎంవో ను శాసిస్తున్న ఆ లేడీ షాడో సీఎం ఎవరు?

## పల్లె మాదే, పట్నం మాదే.. ఈఎంసీ ఓటరు



### జాబితాపై అభ్యంతరాలు?

**ఖమ్మం,తెలంగాణ దిశ:** ఏదులాపురం మున్సిపాలిటీ రెండు సంవత్సరాల క్రితం12 గ్రామాల సముదాయంతో ఏర్పాటైంది. వీటిలో సగం గ్రామాలు పూర్తి పల్లె ప్రాంతం కాగా మిగిలిన సగం సెమీ అర్బన్ ప్రాంతంగా ఉంది. పోలేపల్లి, ఏదులాపురం, పెద్దతండా పాత పంచాయతీల పరిధిలో అనేక కాలనీలు సంవత్సరాల క్రితమే ఏర్పాటు అయ్యాయి. ఏఎంసీలో మొత్తం 45 వేల జనాభా ఉంటే ఈ కాలనీలోనే సుమారు 60 శాతం మంది ఓటర్లు ఉన్నారు. అయితే అసలు చిక్కు ఇక్కడే ఉంది. ఈ ప్రాంతంలో ఏర్పాటైన కాలనీ వాసుల్లో అనేకమంది ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఇక్కడ నివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఇలా ఇక్కడికి వచ్చిన సమయంలో అప్పటికే వారి వారి ప్రాంతాల్లో ఓటు హక్కు కలిగి ఉన్నారు. ఈ ప్రాంతానికి వచ్చిన తర్వాత ఇక్కడా తమకు ఓటు హక్కు ఉండాలని మరోసారి దరఖాస్తు చేసుకున్నారు. ఓటరు బదిలీ కాకుండా నూతన ఓటుకు దరఖాస్తు చేసుకోవడంతో వారికి సైతం ఓటు హక్కు వచ్చింది. దీంతో గత కొద్ది సంవత్సరాలుగా ఇక్కడ ఓటర్లు వారి పూర్వ ప్రాంతాల్లో, ప్రస్తుత నివాస ప్రాంతాల్లో ఓటు హక్కు వినియోగించుకుంటున్న పరిస్థితి నెలకొంది. ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సైతం ఇక్కడి ఓటర్లు దర్జాగా తమ ఓటు హక్కును వినియోగించుకుని మరోమారు మున్సిపాలిటీలో సైతం ఓటు హక్కు వినియోగించు కునేందుకు సిద్ధంగా ఉన్నారు. ఇదంతా స్థానిక యంత్రాంగానికి తెలిసినా, ఎవరైనా అభ్యంతరాలు వ్యక్తం చేస్తే తప్పా ఈ సమస్యకు పరిష్కారం దొరకని పరిస్థితి నెలకొంది. ఈ సమయంలోనే మున్సిపల్ ఓటరు జాబితాకు సంబంధించి ఇప్పటికే డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేసిన ఈఎంసీ అధికారులు సోమవారం ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల నాయకులు ఈ ప్రస్తావనను అధికారుల ముందుకు తీసుకు వస్తారా లేదా పాత పద్ధతి లాగానే కొనసాగించేందుకు అవకాశం కల్పిస్తారా వేచి చూడాలి.

# తరిగిపోతున్న రైతు సహకార సంఘాలు



ఉమ్మడి రాష్ట్రంలో 12 వేల సహకార సంఘాలు, 27 జిల్లా బ్యాంకులు ఉండేవి. 1973లో వయబిలిటీ ప్రోగ్రాం ద్వారా నష్టాల్లో ఉన్న 6000 సంఘాలను రద్దు చేశారు. ఇక 1984లో ఎన్.టి.రామారావు తీసుకొచ్చిన సింగిల్ విండో సిస్టమ్ వల్ల 6000 నుంచి 4610 సంఘాలకు కుదించారు. జిల్లాల సెంట్రల్ బ్యాంకులను 23కు విలీనం చేశారు. అంటేసంఘాలు తరిగిపోయాయి.ఇంకాతరిగిపోతున్నాయి. బ్యాంకులు మాత్రం అదే విధంగా కొనసాగుతున్నాయి. ఇది ఎందుకు జరిగింది?నాబార్డు అధికారులు ప్రత్యేకంగా కమిటీల ద్వారా ఇచ్చిన సిఫారసులను చూస్తే, అసలు విషయాన్ని దాచిపెట్టి సంఘాలు నష్టాల్లో ఉన్నాయి కనుక రద్దు కాబడుతున్నాయని నమ్మబలుకుతున్నారు. ఇందుకు కారణం కమిటీలలో మెజారిటీ భాగం బ్యాంకు అధికారులే ఉండటం గమనించదగ్గ విషయం. అసలు నష్టాలకు కారణం స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ దాన్ని తొక్కిపెట్టి మిగిలిన రాజకీయ కారణాలను తెర మీదకి తీసుకొచ్చారు. మొదటి నుంచి మనం చెబుతున్నది, కనిపిస్తున్నది ఒకటే. అది అకౌంటింగ్ సిస్టమ్. ఇది సరిగా లేనందువల్ల వచ్చిన వడ్డీ అంతా బ్యాంకు వారు తమ అప్పుల ఖాతాకు జమ చేసుకోవడం వలన సంఘాలు ఇన్‌బ్యాలెన్స్‌కి చేరుకుని నష్టాలపాలవుతున్నాయి. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించే ప్రయత్నమే చేయడం లేదు. కాగా సంఘాల్లో సిబ్బంది అధికంగా ఉన్నారని, జీతాలు ఎక్కువ తీసుకుంటున్నారని, ఇవి నాబార్డు నిబంధనలకు లోబడి లేవని కుంటి సాకులు చెబుతూ సహకార ఉద్యమానికి తూట్లు పొడుస్తున్నారు. వైద్యనాథన్ సిఫారసులకు ముందే ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 4,610 సంఘాలను 2795 సంఘాలుగా కుదించారు. దరిమిలా వైద్యనాథన్ ప్యాకేజ్ ద్వారా 1850 కోట్ల రూపాయల నిధులు సహకార సంఘాలు ఇవ్వడం జరిగింది.

ఈ మొత్తం అంతా సహకార సంఘాల బాకీలను డిసిసిబిలు జమ చేసుకొని మిగిలిన మొత్తాన్ని ఫ్లెక్సీ డిపాజిట్లుగా బ్యాంకుల్లో మదుపు చేసుకున్నారు. ఆ మొత్తం నుంచి సంఘాలు వ్యాపారం చేసుకోవడానికి ఇమ్మని అడిగితే×మీరు బిజినెస్ డెవలప్‌మెంట్ ప్లాన్‌లు ఇవ్వండి, మీకు మంజూరు చేస్తాం అని డిసిసిబి నుండి ఆప్కాబు వరకు ఒకే పాట పాడేవారు. కానీ స్టేట్ లెవెల్ ఇంప్లిమెంటేషన్ కమిటీ (ఎస్.ఎల్.ఐ.సి) వారు మాత్రం ఒక తీర్మానం చేసుకుని ఆ తీర్మానం ద్వారా ఫ్లెక్సీ డిపాజిట్‌లో ఉన్న సొమ్మును బ్యాంకులకు దఫదఫాలుగా మొత్తం జమ చేసుకున్నారు. ఆ మొత్తం సొమ్మును వారి సిబ్బంది జీతాలకే వాడుకున్నారు. గట్టిగా అడిగిన అధ్యక్షులు లేకపోవడం వలన మొత్తం ఫ్లెక్సీ డిపాజిట్లు బ్యాంకుల పరం అయిపోయాయి. రీఫైనాన్సు సదుపాయం లేకుండా పోయిన పరిస్థితి నుండి×వైద్యనాథన్ ప్యాకేజీ 1850 కోట్ల రూపాయల వల్ల 11 సెంట్రల్ బ్యాంకులు మామూలు స్థితికి వచ్చాయి. దరిమలా రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఏపీకి 13 జిల్లా బ్యాంకులు 2051 సహకార సంఘాలు ఉన్నాయి. నేటి తాజా పరిస్థితి చూస్తే 2051 సహకార సంఘాలకు కేవలం వందల సంఖ్యలో మాత్రమే సంఘాలు నిలదొక్కుకున్నాయి. మిగిలినవి నష్టాలబాటలో ఉన్నట్టుగా కనిపిస్తున్నాయి. ఇందులో పని చేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం విడుదల చేసిన జీవోల ప్రకారం వేతనాలు ఇవ్వడానికి బ్యాంకులు అడ్డంకి చెబుతున్నాయి. జీవో జారీ చేసి 6 సంవత్సరాలు గడిచినప్పటికి బ్యాంకులు డి.ఎల్.ఎస్.ఎఫ్ ను ఈనాటికీ ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వం ఇచ్చిన జీవోను అమలుపరచడానికి ముందుకు రావడం లేదు. ఉద్యోగులు జీవో అమలు కోసం సంవత్సరాల తరబడి ఆందోళన చేస్తూనే ఉన్నారు. 1964 చట్టం ప్రకారం సహకార రంగంలోని మూడంచెలు సెక్షన్116కు లోబడి సిబ్బంది నియామకాలు, వేతనాలు వగైరా సర్వీసు నిబంధనలు వుంటాయి. బ్యాంకులకు లేని ఆంక్షలను సంఘాలకు పెట్టి నష్టాల ఊబిలోకి ఎందుకు నెడుతున్నారు? ఇప్పటికి 13 జిల్లా బ్యాంకుల్లో మూడు జిల్లా బ్యాంకులు మాత్రమే పరవాలేదనేలా ఉన్నాయి. మిగిలిన 10 జిల్లాల బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ లైసెన్స్ రద్దుకు సిద్ధంగా ఉన్నాయి.

అయినప్పటికీ, వాటికి ప్రభుత్వం మద్దతు ఇస్తున్నది. ఇది సరైన విధానం కాదు. బ్యాంకులతో సమానంగా సహకార సంఘాలను కూడా పరిగణించాలి. సహకార సంఘాలకు ఆర్థిక వెసులుబాటు కల్పించాలి. అలాగే ఆ సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇచ్చిన జీవోలు అమలుపరిచి 2019, 2024 వేతన సవరణ పూర్తిచేసి, మెరుగైన గ్రాట్యుటీ విధానాన్ని అమలు చేయాలి. సహకార సంఘాలు ప్రభుత్వ పథకాలను రైతులకు నేరుగా చేరవేసే, సేవలందించే సాధనాలు. కనుక సంఘానికి ప్రభుత్వం మెరుగైన ఆర్థిక వసతులు కల్పిస్తే రైతులకు సేవ చేసినట్లు అవుతుంది. ప్రభుత్వం ఈ సున్నితమైన విషయాన్ని గుర్తించి ఆ దిశగా సహకార ఉద్యమాన్ని, వ్యవస్థను కాపాడాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# సంపాదకీయం

## కరిగిపోతున్న డాలర్ డ్రీమ్స్...

అగ్రరాజ్యం అమెరికా విదేశీ ఉద్యోగులను తగ్గిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అమెరికా వెళ్లాలని భావిస్తున్న ప్రయాణికులకు దిమ్మతిరిగే షాక్ ఇచ్చేలా టూరిస్ట్ వీసా ఫీజులను యూఎస్ భారీగా పెంచింది అన్న వార్తలు ఇప్పుడు హల్చల్ చేస్తున్నాయి. ఈ నిర్ణయంతో ముఖ్యంగా భారతీయులు, విద్యార్థులు, పర్యాటకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక విదేశీ ఉద్యోగులపై కక్ష గట్టాడు. ముఖ్యంగా భారతీయులను వెళ్లగొట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. నూతన సంవత్సరాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ మార్పులు అమల్లోకి తీసుకువచ్చినట్లు చెప్తున్నారు. దీని ప్రకారం ఇప్పటివరకు 17 వేల రూపాయలు వీసా ఫీజుగా చెల్లిస్తే, ఇకపై 40వేల రూపాయలు వీసా ఫీజుగా చెల్లించాలి. కానీ ఇందులో కొంత ఉపశమనం ఇచ్చే వార్త కూడా యూఎస్ ప్రభుత్వం చెప్పింది, ఎవరైతే యూఎస్ వెళ్లి తిరిగి చెప్పిన సమయంలోనే తిరిగి వస్తారో వారికి వీసా ఇంటిగ్రిటీ ఫీజుగా వసూలు చేసే 250 డాలర్లు తిరిగి ఇస్తారని చెప్తున్నారు. అయితే యూఎస్ తాజా నిర్ణయం అయిన వీసా ఫీజుల పెంపుతో విదేశీ ప్రయాణ ఖర్చులు మరింత పెరిగే అవకాశముంది. ఇప్పటికే విమాన టికెట్లు, హోటల్ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో తాజా నిర్ణయం ప్రయాణికులపై అదనపు ఆర్థిక భారం పడుతుంది. ముఖ్యంగా అమెరికాకు టూరిజం, బిజినెస్, కుటుంబ సభ్యుల సందర్శన కోసం వెళ్లే వారికి ఈ నిర్ణయం ఇబ్బందికరంగా మారింది. డాలర్ డ్రీమ్స్! అమెరికాలో ప్రస్తుతం ఉత్పన్నం అవుతున్న పరిస్థితులు.. భారతీయ మిడిల్ క్లాస్ ను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ విషయం అందరూ పదేపదే చర్చించుకుంటున్నారు. అయితే.. ఎందుకు ఆందోళన చెందాలి అనేది ముందుగా మనం ఆలోచించాలి. అమెరికాలో ఉద్యోగాలు ఇక తగ్గిపోతాయనే భయం, అమెరికాకు చేసే ఎగుమతులు మందగిస్తాయనే భయం.. మిగిలిన యావత్ ప్రపంచాన్ని కూడా ఆందోళనకు గురిచేస్తుండవచ్చు. కానీ కొంచెం లోతుగా, భిన్నంగా ఆలోచిస్తే ఇవన్నీ కూడా అర్థం లేని భయాలే అనిపిస్తుంది. అధిక సంపాదన, అధిక లాభాలు.. ఇలా 'అధిక' అనే పదాన్ని పట్టించుకోక పోతే గనుక.. ఇక ఎవ్వరికీ ఏ చింతా లేదు. నిజానికి ఈ భయాలు మనం పరాధీనులుగా మారిపోతున్నామా అనే అనుమానాన్ని మనకు కలిగిస్తున్నాయి. అమెరికాలో చదువులకోసం లక్షలు కాదు కదా.. కోట్ల రూపాయలు అయినా ఖర్చు పెట్టడానికి మిడిల్ క్లాస్ కూడా సిద్ధమవుతున్నారు. అందరిలోనూ ఇప్పుడు ఆందోళనే. అమెరికాలో పై చదువుల కోసం వెళ్లే వారు నిజంగానే చదువు మీద శ్రద్ధతో వెళుతున్నారా 'భారత దేశంలో దొరకని నాణ్యమైన విద్య నేర్చుకోవచ్చు' అనే నమ్మకంతో వెళుతున్న వారు ఎందరు కనీసం ఒక్క శాతం అయినా కేవలం ఇక్కడ నేర్చిన విద్యను మరింత మెరుగుపరుచుకోవడానికి మాత్రమే అమెరికాకు వెళ్లి రావాలని అనుకునే వాళ్ళు ఉన్నారా ఈ ప్రశ్నలకు ఉన్నారని జవాబు చెప్పడం చాలా కష్టం. అమెరికా చదువుల కోసం వెళుతున్న వారిని కదలిస్తే.. అక్కడి డాలర్ల సంపాదన గురించి.. ఇక్కడకు అక్కడకు సంపాదనలో ఉండే తేడా గురించిన ఆశ కనిపిస్తున్నదే తప్ప.. అక్కడి చదువులు తమను ఎంత పదును పెడుతున్నాయనే చర్చ ఎప్పటికీ ఉండదు. అమెరికాలో చదువుకోవడానికి వెళుతున్న విద్యార్థులు కూడా అన్ని రకాల నిబంధనలను అతిక్రమించి.. చిరుద్యోగాలు, కూలిపనులు చేసుకుంటూ డాలర్లు సంపాదించడానికి వెళ్లిన తొలిరోజునుంచి దృష్టి పెడుతుండడాన్ని కూడా మనం గమనినంచాలి. ట్రంప్ సుంకాలు విధించినప్పటినుంచి భారత్ నుంచి ప్రధానంగా ఫార్మా, ఆక్వా తదితర రంగాలు ప్రభావితం అవుతాయని అంతా అంచనా వేస్తూ వచ్చారు. ఈ రంగాలు దెబ్బతింటాయని, ఎగుమతులు తగ్గుతాయని, ఆ పరిశ్రమల మీద ఆధారపడిన వేలమంది జీవితాలు గందరగోళంలో పడతాయని రకరకాల వ్యాఖ్యానాలు వినిపిస్తూ వస్తున్నాయి. అయితే ఈ రంగాలతో సంబంధం లేని, అమెరికా పరిణామాలతో సంబంధంలేని సగటు భారతీయుల వాదన మరోరకంగా వినిపిస్తూ ఉంటుంది. ఆక్వారంగమే తీసుకుందాం. అమెరికా ఎగుమతుల పుణ్యమాని.. వేల ఎకరాల సారవంతమైన పంట భూములు చేపల, రొయ్యల చెరువులుగా మారిపోయాయి. దీని వల్ల.. భూసారం దెబ్బతింటోంది. పర్యావరణానికి అనన్యమైన హాని జరుగుతోంది. భూగర్భజలాలు కూడా నాశనం అవుతున్నాయి. రకరకాల కాలుష్యాలు పెరుగుతున్నాయి. ఇదంతా పర్యావరణ వేత్తలు ఆక్వారంగం విశ్వరూపం గురించి వెలిబుచ్చే ఆవేదనలు. అదేసమయంలో సగటు వ్యక్తుల వాదన ఇంకోటి కూడా ఉంది. మన ఆక్వా ఉత్పత్తుల్లో అత్యంత నాణ్యమైన రొయ్యలను భారతీయ మార్కెట్ కు అస్సలు అందుబాటులో ఉంచకుండా పూర్తిగా ఎగుమతులు చేసేస్తున్నారనేది ఒక వాదన. ఇక్కడి నేలలను నిస్సారం చేస్తున్నారు.. ఇక్కడి వనరులను వాడుకుంటున్నారు. ఇక్కడి పర్యావరణాన్ని నాశనం చేస్తున్నారు. అంతా కలిపి వాటిని తినే భాగ్యం మాత్రం విదేశాలకే ఉండాలన్నట్టుగా వ్యవహరిస్తున్నారు.. అని వారు వాదిస్తున్నారఇప్పుడు ఈ సుంకాలు ఆక్వా పరిశ్రమ మీద ప్రభావం చూపిస్తే.. ఆ రంగం తక్కువ నష్టాలతో బయటపడడానికి వేరే ప్రత్యామ్నాయమే లేదా అనేది ప్రధానంగా ఆలోచించాల్సిన సంగతి. ఇతర దేశాలకు ఎగుమతులు చేసుకుంటే మాత్రమే అధిక లాభాలు దక్కుతాయా భారతీయ మార్కెట్ ఎప్పటికీ.. తమ నాణ్యమైన రొయ్యలను కొనుగోలు చేసే శక్తితో లేదని వారు అనుకుంటున్నారా అనేవన్నీ కూడా చర్చకు రావాల్సిన అంశాలే. ఏదిఏమైనప్పటికీ మోడీ చెప్పిన మాట నిజం. ఇతరులమీద ఆధారపడడం అనేదే మనకు అసలైన శత్రువు. రొయ్యల పరిశ్రమకు సంబంధించిన వారు కూడా స్వదేశీ మార్కెట్ ద్వారానే గరిష్టమైన లాభాలు సంపాదించుకోవడం ఎలాగో అన్వేషించగలిగిన నాడు.. ట్రంప్ కాదు కదా.. అంతకంటె బలమైన, అంతకంటె క్రూరమైన ప్రపంచ పాలకుడు మరొకడు అవతరించినా కూడా.. మనల్ని ఎలాంటి ఒత్తిడికి గురిచేయలేడు అనేది వాస్తవం. కొంచెం పచ్చిగా చెప్పుకోవాలంటే.. అక్కడ ఎమ్మె స్ డిగ్రీ చేయడం అనేది.. అక్కడ ఉద్యోగం దొరకబుచ్చుకోవడం కోసం ఒక సాకు మాత్రమే. ప్రధాన లక్ష్యం.. సంపాదనే. ఆ క్లారిటీ అందరికీ ఉన్నది గనుకనే.. తొలినాటినుంచి సంపాదన మీద దృష్టిపెడుతూ వస్తున్నారు. ఈ క్రమంలో హెచ్ 1బీ వీసా నిబంధనలు కఠినతరం చేశారు. వీసా ఫీజు రూ. లక్ష డాలర్లకు పెంచారు. తాజాగా వీసా కేటాయింపు ప్రక్రియలో ర్యాండమ్ లాటరీ వ్యవస్థను మార్చి, వేతనం, నైపుణ్యాల ఆధారంగా జారీ చేయాలని నిర్ణయించారు. ఈ మార్పులు ఫెడరల్ రిజిస్టర్‌లో ప్రచురితమయ్యాయి. 2027 ఆర్థిక సంవత్సరం క్యాప్ రిజిస్ట్రేషన్ నుంచి అమలవుతాయి. ఇకపై అధిక వేతనాలు పొందే నిపుణులకు ఎంపిక అవకాశాలు గణనీయంగా పెరుగుతాయిఅమెరికా కార్మిక శాఖ, హెచ్ 1బీ ఉద్యోగుల వేతనాలను నాలుగు లెవల్స్‌గా వర్గీకరించింది. ఎంట్రీ లెవల్ వర్కర్లుర్యాండమ్ లాటరీలో ఒక్కసారి మాత్రమే పాల్గొంటారు (ఛాన్స్ 15% తగ్గుతుంది)మధ్యస్థ నైపుణ్యం రెండుసార్లు ఎంపిక అవకాశం (31%ఛాన్స్). అధిక నైపుణ్యం మూడుసార్లు ప్రవేశం (46% అవకాశం). అత్యధిక వేతనం నలుసార్లు లాటరీలో పాల్గొనవచ్చు ( (61% ఎంపిక ఛాన్స్). హెచ్ 1బీ/హెచ్ 4 అపాయింట్‌మెంట్ ఆలస్యాలతో భారతీయ వలసదారులు ఇబ్బంది పడుతున్నారు. చట్ట ఉల్లంఘనలకు క్రిమినల్ కేసులు, జరిమానాలు విధిస్తామని హెచ్చరించింది.

# భారతీయ టెకీలపై పెరుగుతున్న ద్వేషభావం!

## – చోరబాటుదారులు, దొంగలు అంటూ ఆరోపణలు..?



న్యూఢిల్లీ: డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా రెండొవసారి ఎన్నికైన తరువాత ఆ దేశంలో భారత టోకీలపై ద్వేష భావం తీవ్రంగా పెరిగిపోతోంది. వాస్తవంగా మన దేశానికి చెందిన టెకీలు అమెరికాకు అందిస్తున్న సాంకేతిక సేవలు ఎనలేనివి. అయితే అమెరికా సంస్థలలో ఉన్నత స్థానాలలో ఉంటూ. సిలికాన్ వ్యాలీలో ఆవిష్కరణలకు నాయకత్వం వహిస్తున్న భారతీయ టెకీలు ప్రస్తుతం ట్రంప్ ప్రభుత్వం నుంచి దాడిని ఎదుర్కొంటున్నారు. ట్రంప్ తన మద్దతుదారులను సంతోషపెట్టే ప్రయత్నంలో భారతీయ ఇంజినీర్లు, కోడర్లపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. వారు అమెరికాలో ప్రవేశించేందుకు ఉపకరించిన హెచ్-1బి వీసా పథకం నేడు అసాధారణ శల్యపరీక్షకు గురవుతోంది. కొత్తగా హెచ్-1బి వీసాల కోసం దరఖాస్తు చేసే వారు లక్ష డాలర్ల ఫీజు సమర్పించుకోవాల్సి వస్తోంది. పైగా వారి సోషల్ మీడియా ఖాతాలపై తీవ్రమైన నిఘా పెడుతున్నారు. ఇక జాత్యాహంకార ధోరణులు సరేసరి. ఇలా వారు దాటాల్సిన అడ్డంకులు ఎన్నో ఉంటున్నాయి. భారతీయులు తమ ఉద్యోగాలను లాక్కుంటున్నారన్న భయం అమెరికాలో తీవ్రంగా పెరిగిపోయింది. అమెరికాలో వలస వ్యతిరేక ధోరణులు ప్రబలిపోయాయి. భారతీయులపై జాత్యాహంకారం కూడా పెరిగింది. రాబోయే సంవత్సరంలో భారతీయులను, హిందూ దేవాలయాలను లక్ష్యంగా చేసుకొని దాడులు జరగవచ్చునని క్రిస్మస్ సందర్భంగా అమెరికా పాత్రికేయుడు మాట్ ఫోర్నీ బాహాటంగానే హెచ్చరించారు. అమెరికాలో నివసిస్తున్న భారతీయులందరినీ స్వదేశానికి పంపే అవకాశం ఉన్నదని కూడా ఆయన తెలిపారు.

ప్రబలుతున్న జాత్యాహంకార ధోరణులు: భారతీయ టెకీలకు వ్యతిరేకంగా మాగా ఉద్యమకారులు చేస్తున్న వాదనలు ఎలా ఉన్నాయంటే. భారత టెకీలు అమెరికన్ల ఉద్యోగాలను దొంగిలిస్తున్నారట. మనలో నైపుణ్యం తక్కువగా ఉంటుందట. అసలు హెచ్-1బి వీసా పథకమే ఓ కుంభకోణమట. అమెరికాలో భారతీయులు లేదా భారత సంతతికి చెందిన వారికి వ్యతిరేకంగా జాత్యాహంకారం బాగా పెరిగిపోయింది. హెచ్-1బి వీసా పథకంలో చేసిన మార్పులు అక్కడ భారతీయులకు ఉన్న స్థానమేమిటో చెబుతున్నాయి. మన టెకీల పైన్న ఉన్న ద్వేష భావం క్రమేపీ ప్రధాన స్రవంతిలో ప్రవేశించింది.

ప్రభావవంతమైన భారతీయ అమెరికన్లు సైతం లక్ష్యంగా మారిపోయారు. హెచ్-1బి వీసా పథకంలో చేసిన మార్పులు భారతీయుల పరిస్థితిని మరింత దుర్భరంగా మార్చేశాయని న్యూయార్క్ పనిచేస్తున్న సాంకేతిక నిపుణుడొకరు వ్యాఖ్యానించారు. అమెరికాలో పనిచేస్తున్న భారతీయ టెకీల భవిష్యత్తు వ్యక్తిగత పనితీరు, భాగస్వామ్యం కంటే విధానపరంగా జరిగే మార్పులపై ఆధారపడి ఉంటుందని ఆయన తెలిపారు. అధిక జీతం పొందుతున్న వారిని ప్రోత్సహించడం, చౌకగా లభించే ఉద్యోగులను నిరుత్సాహపరచడం వంటి మార్పులను ఆయన ఉదహరించారు.

ప్రముఖులను సైతం వదలడం లేదు: చివరికి పరిస్థితి ఎలా తయారైందంటే అమెరికా సంస్థల తమ వద్ద పనిచేస్తున్న భారతీయ టెకీల గుర్తింపును గోప్యంగా ఉంచాల్సి వస్తోంది. దీపావళి పండుగ శుభాకాంక్షలు చెప్పే విషయంలో కూడా ద్వేషభావం స్పష్టంగా కన్పించింది. అమెరికన్లు లక్ష్యంగా చేసుకున్నది కేవలం హెచ్-1బి వీసా హెూల్డర్లనే కాదు. ఎఫ్బిఐ చీఫ్ కష్ పటేల్, రాజకీయవేత్త, దౌత్యవేత్త నిక్కీ హేలీ వంటి ప్రముఖులను కూడా స్వదేశానికి వెళ్లిపోవాల్సిందిగా వందలాది శ్వేతజాతి ఆధిపత్య ఖాతాలు సూచించాయి. గత దశాబ్ద కాలంలో ఆన్లైన్లో భారతీయులపై విద్వేష భావన బాగా పెరిగిపోయిందని పరిశోధకులు గుర్తించారు. భారతీయులను చొరబాటుదారులుగా, ఉద్యోగాల దొంగలుగా చిత్రించే పోస్టుల సంఖ్య గణనీయంగా పెరిగింది.

# జంట నీరు సురక్షితమేనా?



**హైదరాబాద్,తెలంగాణ దిశ :** జలమండలి ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, నిర్వాహణలోపం కారణంగా జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ నీరు కలుషితం అవుతోందంటూ విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో మహానగరానికి సరఫరా అయ్యే తాగు నీరు సురక్షితమైనదేనా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గతనెల ఓ ట్యాంకర్‌తో సెప్టిక్ వ్యర్థాలను గండిపేట జలాశయంలో పారయబోయడం కలకలం రేపింది. ఈసంఘటనతో నగర ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మనం నిత్యం తాగే నీళ్లలో సెప్టిక్ వ్యర్థాలు కలుస్తున్నాయా? అని ఆందోళనకు గురయ్యారు. పటిష్టమైన వ్యవస్థను కలిగి ఉండి, గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు జలమండలి శివారు జిల్లాల్లో కూడా విస్తరించి ఉంది. ఇంతపెద్ద నెట్‌వర్క్ ఉన్నప్పటికీ జంట జలాశయాల్లోకి వ్యర్థాల డంపింగ్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నిత్యం జలమండలితో పాటు విజిలెన్స్ అధికారుల నిఘా ఉన్నప్పటికీ ప్రైవేట్ వ్యక్తులు యథేచ్ఛగా సెప్టిక్ వ్యర్థాలను జలాశయాల్లో పారబోస్తున్నారంటే నిఘా వ్యవస్థ నిర్లక్ష్యం స్పష్టమవుతోంది. అదేవిధంగా గండిపేట నుంచి ఆసిఫ్‌నగర్ దాకా 14 కిలో మీటర్లున్న కాండ్యూట్ నీరు కూడా అక్కడక్కడా కలుషితమవుతున్నది. కాండ్యూట్‌లో కొనిచోట్ల పైకప్పులుగా ఉంచిన రాళ్ల మధ్య గ్యాప్‌లు ఏర్పడి దానిపైన చెత్త పారబోస్తుం డటంతో నీరు కలుషితమవుతున్నది.

పర్యవేక్షణ వైఫల్యమే కారణమా?: జంట జలాశయాల్లో సెప్టిక్ వ్యర్థాలతో పాటు ఇతర వ్యర్థాల పారబోసిన ఘటనలు మునుపెన్నడూ వెలుగులోకి రాలేదు. ఇటీవల జరిగిన ఘటనతో జలమండలి అధికారులు, సిబ్బంది పనితీరుపై సందేహాలు కలుగుతున్నాయి. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాల పరిరక్షణకు ఇద్దరు జలమండలి సిబ్బంది, ఒక గార్డు చొప్పున పెట్రోలింగ్ నిర్వహిస్తారు. వీరు ఉదయం 10 గంటలకు విధుల్లోకి వచ్చి సాయంత్రం దాకా పెట్రోలింగ్ నిర్వహిస్తారని అధికారులు చెప్తున్నారు. సెప్టిక్ ట్యాంకర్ ఓనర్లు ఇదే అదనుగా తెల్లవారుజాము(ఉదయం 5గంటల) నుంచి ట్యాంకర్ల ద్వారా సెప్టిక్ వ్యర్థాలను జలాశయాల్లోకి వదులుతున్నట్లు సమాచారం. గతనెల 17న కూడా శివనాయక్ అనే వ్యక్తి ఉదయం 8 గంటలకు సెప్టిక్ వ్యర్థాలను ఉస్మాన్‌సాగర్ జలాశయంలో పారబోసేందుకు ప్రయత్నించాడు. జలమండలి సిబ్బంది ఉదయం 10 గంటలకు విధుల్లోకి వస్తుండటంతో అప్పటికే అక్రమార్కులు తమ పని కానిచ్చేస్తున్నట్లు తెలుస్తున్నది. నగర ప్రజల తాగునీటి అవసరాలకు వినియోగించే నీటిలో సెప్టిక్ వ్యర్థాలు, గృహ వ్యర్థాలను కలవనీయకుండా ఉండాలంటే జలమండలి నిరంతర పర్యవేక్షణ చేపట్టాల్సి ఉంటుంది. ఇప్పటికైనా పెట్రోలింగ్‌కు మరింత మందిని నియమించి షిఫ్టుల వారీగా నిఘా ఉంచాలని నగరప్రజలు కోరుతున్నారు.

ఉస్మాన్‌సాగర్‌లోకి యథేచ్ఛగా గృహ వ్యర్థాలు..: జంట జలాశయాల్లో ఒకటైన ఉస్మాన్‌సాగర్‌లో పరీవాహక ప్రాంతాల ప్రజలు.. గృహవ్యర్థాలతో పాటు చెత్తను బస్తాలు, పాలిథిన్ కవర్లలో తీసుకొచ్చి జలాశయంలో పారబోస్తున్నారు. దీంతో జలాశయం చుట్టూ చెత్త కుప్పలుగా పేరుకుపోతున్నది. దీంతో తాగునీరు కలుషితం అవుతున్నది. అదేవిధంగా ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ పరీవాహక ప్రాం తాల్లో మత్స్యకారులు చేపల వ్యర్థాలను కూడా పడేస్తున్నారు. దీంతో ఆ వ్యర్థాలు కుళ్లిపోయి నీరు కలుషితమవడంతో పాటు దుర్వాసన వెదజల్లుతున్నది. కొన్నిచోట్ల గృహ వ్యర్థాలతో పాటు, ప్లాస్టిక్ వ్యర్థాలు విచ్చలవిడిగా పడేస్తున్నారు. జంట జలాశయాల చుట్టూ ఫంక్షన్ హాళ్లు, రిసార్ట్స్ ఉండటంతో వాటిల్లో ఫంక్షన్లు, వేడుకల కోసం ఏర్పాటు చేసిన అలంకరణ వ్యర్థాలను కూడా పడేస్తున్నారు. ఎవరుపడితే వారు చెత్తను జలాశయాల్లో పడేసి కలుషితం చేస్తున్నారు. నగరంలోని ప్రజలకు మంచినీటిని అందించే జలవనరులను సంరక్షించాల్సిన జలమండలి అధికారులు మేల్కొని నీటిని కలుషితం కాకుండా అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

# వల్లభనేని వంశీ మళ్లీ గాయబ్..!


**విజయవాడ,తెలంగాణ దిశ :** సామాన్యుడికి కేసులు, కోర్టులు అంటే భయం. ఎందుకంటే మంచి భవిష్యత్తు పోతుంది.. ఆర్థికంగా ఇబ్బందులు ఎదురవుతాయి. కానీ రాజకీయ పార్టీల నేతలకు అలా కాదు. వారికి కేసులు అనేవి కామన్. జైలు జీవితం అనేది సర్వసాధారణం. ఇదంతా ఎందుకు చెప్పాల్సి వచ్చిందంటే ప్రస్తుతం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ పరారీ అయినట్లు వార్తలు వస్తున్నాయి.. ఓ కేసు విషయంలో ఆయనకు అరెస్టు తప్పదని ప్రచారం నడుస్తోంది. తన కార్యాలయం వద్ద ఆందోళన చేసిన టిడిపి కార్యకర్త పై దాడి చేశారన్న ఫిర్యాదు పై ఆయనను అరెస్టు చేస్తారని ప్రచారం నడుస్తోంది. అయితే ఇప్పుడు ఆయనతో పాటు అనుచరులు సైతం అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే అందులో ఎంత నిజం ఉందో చూడాలి. 2019లో తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఫిరాయించారు వల్లభనేని వంశీ మోహన్. ఆ సమయంలో ఆయన కేవలం చంద్రబాబుతో పాటు లోకేష్ పై విరుచుకు పడడానికే అన్నట్టు ఉండేవారు. కేవలం దానికోసమే ఆయనను వైసీపీలోకి రప్పించినట్లు అప్పట్లో వ్యవహారం నడిచేది. నోటికి ఎంత వస్తే అంత మాట అనేవారు వల్లభనేని వంశీ మోహన్. ఒకానొక దశలో చంద్రబాబు సతీమణి కోసం కూడా అనుచిత వ్యాఖ్యలు చేశారు. అయితే దీనిపై స్ట్రాంగ్ గా రియాక్ట్ అయ్యారు లోకేష్. రెడ్ బుక్ లో అందరి పేర్లు రాస్తున్నానని.. తప్పకుండా అందరిపై చర్యలు ఉంటాయని అప్పట్లో హెచ్చరించారు. కానీ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత వల్లభనేని వంశీ మోహన్ విషయంలో పెద్దగా కలుగ చేసుకోలేదు. అయితే వైసీపీ హయాంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయం పై దాడి జరిగింది.

అప్పటి కేసును ఉపసంహరించుకోవాలని కోరుతూ కార్యాలయంలో పనిచేసిన కంప్యూటర్ ఆపరేటర్ పై ఒత్తిడి చేశారు వల్లభనేని వంశీ మోహన్. బాధితుడు ఫిర్యాదుతో ఆ కేసు మళ్లీ మొదలైంది. అలా ఒక్కో కేసు వల్లభనేని వంశీ మోహన్ మెడకు చుట్టుకుంది. దాదాపు 5 నెలలకు పైగా రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు వల్లభనేని వంశీ మోహన్. పలుమార్లు జైలులో అస్వస్థతకు కూడా గురయ్యారు. అయితే బెయిల్ పై బయటకు వచ్చిన ఆయన అనారోగ్యానికి గురి కావడంతో కొద్దిరోజుల పాటు విశ్రాంతి తీసుకున్నారు. ఇటీవల రాజకీయ పరామర్శలు చేస్తున్నారు. పొలిటికల్ గా యాక్టివ్ అవుతున్నారు. అయితే ఇప్పుడు మరోసారి వల్లభనేని వంశీ అరెస్ట్ జరుగుతుందని ప్రచారం నడిచింది. కూటమి అధికారంలోకి వచ్చిన కొత్తలో తెలుగుదేశం పార్టీ ఒక నిరసన కార్యక్రమం చేసింది.

వల్లభనేని వంశీ మోహన్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసిన ఓ టిడిపి కార్యకర్తపై అనుచరులతో దాడి చేయించారన్నది ఆయనపై వచ్చిన అభియోగం. ఎప్పుడో నెలల కిందట వచ్చిన ఫిర్యాదు పై ఇప్పుడు పోలీసులు కేసు నమోదు చేశారు. విచారణకు సిద్ధపడ్డారు. దీంతో వల్లభనేని వంశీ మోహన్ తో పాటు ఆయన అనుచరులు కనిపించకుండా మానేశారు. అప్పటినుంచి వల్లభనేని వంశీ మోహన్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు ప్రచారం జరిగింది.

కానీ ఆయన ముందస్తు బెయిల్ కోసం అలా చేసి ఉంటారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఒకసారి కేసులు ఎదుర్కొని బెయిల్ పై బయటకు వచ్చాక అంత ఈజీగా మళ్లీ జీవితం ఉండదని చెబుతున్నారు. ఎందుకంటే అంతకు ముందు కేసుల్లో బెయిల్ తీర్పులను ఆధారంగా చేసుకుని న్యాయపరంగా ఉపశమనం పొందే అవకాశం ఉంటుంది. కేవలం కోర్టు నుంచి వచ్చే ఆదేశాల కోసం ఎదురు చూస్తారే తప్ప అజ్ఞాతంలోకి వెళ్లారన్నది మెజారిటీ విశ్లేషకుల అభిప్రాయం. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి

# వేసవి వ్యాధులు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు



వేసవి ఎండలతో అనేక రుగ్మతలు వ్యాపిస్తుండటం సహజం. డీ హైడ్రేషన్ నుంచి ఫుడ్ పాయిజనింగ్ వరకూ కొన్ని వ్యాధులు వచ్చే అవకాశం ఉంది. చాలా వ్యాధులు వైరస్‌ల వల్ల వస్తాయి. పరిశు భ్రతకు ఎక్కువ శ్రద్ధ వహించాలి. తరచుగా చేతులు, కాళ్లు కడుక్కోవాలి. ప్రయాణం చేసేటప్పుడు హ్యాండ్ శానిటైజర్ ఉ పయోగించటం మర్చిపోవద్దు. శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచుకోవటం చాలా అవసరం. వేసవిలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యల వివరాలు ఇవిగో వడదెబ్బ (సన్‌స్ట్రోక్) : ఎండలో ఇష్టానుసారంగా తిరిగినా, నీరు తక్కువగా తీసుకున్నా వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంది. శరీర ఉష్ణోగ్రత 104 డిగ్రీల కంటే ఎక్కువగా ఉన్నా, అయోమయం, గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస తీసుకోవటంలో ఇబ్బంది, చెమట పట్టకపోవటం, కాళ్ళూ చేతుల నొప్పులు, శరీరం తిమ్మిరి, వాంతులు, తలనొప్పి, స్పృహకోల్పోవటం వంటివి వడదెబ్బ లక్షణాలు. వడదెబ్బ తగిలిన వ్యక్తి శరీరాన్ని చల్లబర్చాలి. తడిగుడ్డతో శరీరమంతా తుడవాలి. నీళ్లు తాగించి వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్ల టం ఉత్తమం. ఈ సమస్య రాకుండా ఉండాలంటే తీరు ఎక్కువగా తాగాలి. నిమ్మరసం, కొబ్బరినీరు, గ్లూకోజ్ డి వంటివి తీసుకోవాలి. ఇంట్లో ఎలక్ట్రోరల్ ఫౌడర్ లేదా ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచుకోండి. అవి అందుబాటులో లేకపోతే చక్కెర, ఉప్పు కలిపిన నీరు తాగండి.

విషాహారం (ఫుడ్‌పాయిజనింగ్) : ఆహారం ద్వారా వ్యాపించే వ్యాధులు వేసవిలో సాధారణం. ఇవి ఎక్కువగా హానికారక బ్యాక్టీరియా, పరాన్నజీవుల వల్ల వస్తాయి. అధిక వేడికారణంగా ఆహారం త్వరగా పాడవుతుంది. అలాంటి ఆహారం తీసుకోవటం వల్ల ఫుడ్ పాయిజనింగ్ అయ్యే ప్రమాదం ఉంటుంది. ఆహారం చెడిపోకుండా చూసుకోవాలంటే బాగా ఉడికించాలి. వండిన ఆహారాన్ని బయట వేడిలో ఉంచినప్పుడు బ్యాక్టీరియా పెరుగుతుంది. ఈ సమస్యను అధిగమించేందుకు తాజా ఆహారాన్ని తినటం ముఖ్యం. మసాలాలతో కూడిన ఆహారాన్ని తగ్గించాలి.

కంటి ఇన్ఫెక్షన్ : ఈ కాలంలో కనిపించే కొన్ని సాధారణ కంటి వ్యాధుల్లో కంటి వాపు, అలెర్జీ, కంజక్టివైటిస్ ఉంటాయి. తగినంత విశ్రాంతి కళ్లకు ఇవ్వాలి. వాటిపై ఒత్తిడి తగ్గించాలి. మీ కళ్ళు, ముఖాన్ని క్రమం తప్పకుండా శుభ్రమైన నీటితో కడగాలి. ఎండలో బయటకు వెళ్తే కళ్లజోడు వాడటం మంచిది. సమస్యలు వస్తే డాక్టరు సిఫారసు మేరకు ఐడ్రాప్స్, మందులు వాడాలి.

చర్మ సమస్యలు : సూర్యుడి అతినీలలోహిత కిరణాలు వల్ల చర్మంలోని కణాలు దెబ్బతింటాయి. ఎండలో ఎక్కువగా తిరిగితే చర్మం కమిలిపోతుంది. అధిక తేమ, వేడి కారణంగా చర్మంపై ఎరుపు దద్దుర్లు, స్వేద గ్రంథులు మూసుకుపోవటం వంటి సమస్యలు ఉ త్పన్నమవుతాయి. చెమట వల్ల మచ్చలు, దురద మంట వస్తుంది. చర్మ సమస్యలు రాకుండా ఉండా లంటే వేసవిలో సన్‌స్క్రీన్ లోషన్లు వంటివి కూడా ఉపయోగించొచ్చు. వాడిన దుస్తులను ఉతక్కుండా మళ్లీ వాడకూడదు. చెమట ఎక్కువగా పడుతున్నం దున స్నానం రెండుమూడు సార్లు చేయొచ్చు. శరీరానికి గాలి తగిలేలా వదులైన, చెమట పీల్చే కాటన్ దుస్తులు ధరించటం మేలు.

అతిసార : ఎండవేడి కారణంగా ఆహారం త్వరగా పాడైపోతుంది. అలాంటి ఆహారం తీసుకుంటే వేసవిలో విరోచనలు సాధారణం. కలుషిత ఆహారం తినటం, నీరు తాగటం, మద్యపాన అలవాట్లు డయేరియాకు దారితీస్తాయి. అతిసారం నుంచి దూరంగా ఉండటానికి నీటిని మరిగించిన తర్వాత మాత్రమే తాగటం అలవాటుగా చేసుకోవాలి. కూరగాయలను ముక్కలుగా చేయటానికి ముందు, తర్వాత వాటిని బాగా కడగాలి. ఇళ్లల్లో ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా చూసుకోవాలి. పాడైనవి కాకుండా వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవటం మేలు.

చికెన్‌పాక్స్ : చికెన్‌పాక్స్ (అమ్మోరు) చాలా సాధారణ వేసవి వ్యాధుల్లో ఒకటి. ఇది అధిక జ్వరంతో శరీరంపై ఎరుపురంగులో ఉండే చిన్న దద్దుర్లు రూపంలో ప్రారంభమవుతుంది. ఇది పిల్లల్లో తక్కువ రోగ నిరోధకశక్తి ఉన్న వారిలో సాధారణంగా కనిపిస్తుంది. ఇది అంటువ్యాధి. అందువల్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి. ఇది సోకినప్పుడు బయటకు తిరగకుండా ఇంట్లో ఉండటమే మేలు. మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. త్వరగా తగ్గే వీలుంది.

తట్టు : మీజిల్స్ మరో సాధారణ వేసవి వ్యాధి. మీజిల్స్‌కు కారణమయ్యే పారామిక్సో వైరస్ వేసవిలో వేగంగా సంతానోత్పత్తి చేస్తుంది. దీని ప్రారంభ లక్షణాలు దగ్గు, అధిక జ్వరం, గొంతునొప్పి, కళ్లు ఎర్రబడటం, తరువాతి దశలో, చిన్న తెల్లటి మచ్చలు ఏర్పడతాయి. మీజిల్స్ దద్దుర్లు శరీరం అంతటా కనిపిస్తాయి. మందులు వాడితే తగ్గిపోతుంది.

కామెర్లు : నీటి ద్వారా సంక్రమించే వ్యాధి. ఇది హైపటైటిస్ ఎ వల్ల వస్తుంది.ప్రధానంగా కలుషిత మైనఆహారం, నీటి వినియోగం వల్ల వస్తుంది.సకాలంలో చికిత్స చేయకపోతే ఈవ్యాధికాలేయం పనితీరు ను ప్రభావితం చేస్తుంది. ఇది పిత్తం అధిక ఉత్పత్తికి దారితీస్తుంది.

టైఫాయిడ్ : జ్వరం వస్తే సొంత వైద్యంతో నిర్లక్ష్యం చేయొద్దు. జ్వరంతోపాటు తలనొప్పి, నీరసంగా ఎక్కువగా ఉంటే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. అపరిశుభ్ర ఆహారం, నీరు తీసు కోవటం వల్ల ఈ సమస్య వస్తుంది. కలుషిత ఆహారం, నీటి వనరులు బ్యాక్టీరియాకు సంతానోత్పత్తికి ప్రదేశంగా మారతాయి. టైఫాయిడ్ వస్తే బలహీనత, ఆకలిలేకపోవటం, కడుపులో నొప్పి, అధిక జ్వరం వంటి లక్షణాలు కన్పిస్తాయి.

గవదబిళ్ళలు : వేసవి వ్యాధుల్లో గవదబిళ్లలు అత్యంత అంటువ్యాధి. ఈ వైరల్ వ్యాధి పిల్లలను ప్రభావితం చేస్తుంది. ఈ అంటువ్యాధి సోకిన వ్యక్తి దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు వ్యాపిస్తుంది. లాలాజల గ్రంథివాపు, కండరాలనొప్పి, జ్వరం, తలనొప్పి, ఆకలి లేకపోవటం, బలహీనత వంటి లక్షణాలు కన్పిస్తాయి.

తలనొప్పి : అధిక ఉష్ణోగ్రతలతో తలనొప్పి ఎక్కువగా కనిపిస్తుంది. వేడి వల్ల వచ్చే తలనొప్పి శరీరం వేడికి ప్రతి స్పందించటం వల్ల కూడా వస్తుంది.

పైన పేర్కొన్న వ్యాధులకు అధునాతనమైన మందులు అందుబాటులో ఉన్నాయి. డాక్టరు సలహా మేరకు వాటిని ఉపయోగిస్తే అవి నియంత్రణలోకి వస్తాయి.

ఈ చిట్కాలు పాటించండి: తరచూ మంచినీరు, నిమ్మకాయ ద్రావణంతోపాటుగా ఎక్కువ మజ్జిగ తీసుకోవాలి. నారింజ, దానిమ్మ వంటి పండ్లను తినాలి. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకూ బయటకు వెళ్లకండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. సూర్యకాంతికి గురి కావడాన్ని తగ్గించండి. ఉదయం లేదా సాయంత్రం మాత్రమే వ్యాయామం వంటి కార్యక్రమాలను చేయండి. కళ్ల సంరక్షణ కోసం కూలింగ్ గ్లాసులు పెట్టుకోవాలి. లేతరంగు, తేలికైన వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలి. బ్యాక్టీరియాతో ఉండే స్ట్రీట్‌ఫుడ్ తినొద్దు ప్యాకింగ్ చేసిన పండ్లు, కూరగాయలు తీసుకోవద్దు. పండ్లు, కూరగాయల వినియోగాన్ని పెంచండి. ఆల్కాహాల్, కెఫైన్ తీసుకోవద్దు. కూల్‌డ్రింక్స్ తాగొద్దు.



## యాలకులను తిని గోరు వెచ్చని నీళ్లను తాగండి..

### రెండు పూటలా ఇలా చేస్తే ఎంతో మేలు జరుగుతుంది..

యాలకులనిమనం ఎంతో పూర్వకాలంనుంచే వంట ఇంటి మసాలా దినుసుగా ఉపయోగిస్తున్నాం. యాలకులను వేస్తే వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఎక్కువగా మసాలా వంటల్లో యాలకులను వేస్తుంటారు. అయితే ఆయుర్వేద ప్రకారం యాలకులు ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. యాలకుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి.ఇవి మనల్నిఆరోగ్యంగాఉంచుతాయి. రోగాల నుంచి రక్షిస్తాయి. యాలకులను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. యాలకుల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. కనుక యాలకులను రోజూ తింటుంటే వాపులు, నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థ్రైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్లు, మోకాళ్ల నొప్పులు ఉ న్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

**జీర్ణ సమస్యలకు..:** రోజూ భోజనం చేసిన అనంతరం రెండు పూటలా ఒక యాలక్కాయను తిని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీళ్లను తాగుతుండాలి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ క్రియ సాఫీగా జరుగుతుంది. పొట్టలో గ్యాస్ ఏర్పడదు. కడుపు ఉ బ్బరం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే మలబద్దకం కూడా తగ్గుతుంది. పేగుల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. యాలకులను తిని గోరు వెచ్చని నీళ్లను తాగితే గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. దగ్గు, జలుబు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాస మార్గాల్లో ఉండే అడ్డంకులు పోతాయి. శ్వాస సరిగ్గా ఆడుతుంది.


**గాఢ నిద్రకు..:** యాలకుల్లో ఒత్తిడిని తగ్గించే సమ్మేళనాలు ఉంటాయి. యాలకులను రోజూ తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుం టారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. యాలకుల్లో డై యురెటిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల యాలకులను తింటే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోయి శరీరం అంతర్గతంగా శు భ్రంగా మారుతుంది. శరీరం డిటాక్స్ అవుతుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. యాలకుల్లో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉ ంటాయి. ఇవి నోట్లో ఉండే బ్యాక్టీరియాను నిర్మూలిస్తాయి. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. చిగుళ్ల నుంచి రక్తం కారే సమస్య తగ్గుతుంది.

**క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు..:** యాలకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల మన శరీరానికి కలిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో కణాలు సురక్షితంగా ఉంటాయి. ఫలితంగా క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు. గుండె పోటు రాకుండా రక్షిస్తాయి. అధిక బరువు ఉన్నవారు రోజూ యాలకులను తిని నీళ్లను సేవిస్తుంటే ఫలితం ఉంటుంది. శరీర మెటబాలిజం పెరుగు తుంది. క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. బరువు నియంత్రణ లో ఉంటుంది. గుండె ఆరోగ్యానికి యాలకులు ఎంతో మేలు చేస్తాయి. వీటిని రోజూ తింటే రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఇది బీపీని తగ్గిస్తుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుం ది. ఇలా యాలకులను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. రోజూ ఉదయం, సాయంత్రం తింటే ఎక్కువ ఫలితం ఉంటుంది.

# భయం నుంచే కోపం!

కోపం, క్రోధం, ఆగ్రహం.. భయం–అన్నీ ఒక్కటే. కోపం తాటాకు మంటలా క్షణికం అయితే, క్రోధం చింతనిప్పులా తీవ్రతరం.. దీర్ఘకాలికం అని చెబుతారు. మనిషన్న తర్వాత కోపం సహజం. కానీ, అది క్రోధంగా మారకూడదు. ఈ క్రోధం ఎదుటివారిని ఎంతవరకూ కాలుస్తుందో తెలియదు కానీ, తనను మాత్రం తక్షణం కాలుస్తుంది. విచక్షణ కోల్పోయేలా చేస్తుంది. ఓ సింహం తన కంటబడిన కోతిని వెంటాడుతుంది. అది ప్రాణ భీతితో ఎత్తైన చెట్టు ఎక్కింది. కోతి తప్పించుకుందన్న అక్కసు, ఆక్రోశంతో ఊగిపోయిన సింహం%ౌ%పట్టలేని క్రోధంతో ఆ చెట్టును కూల్చేస్తుంది. అది కాస్తా తనమీదే పడటంతో.. ఆ చెట్టుకింద పడి సింహం చచ్చిపోతుంది. అందుకే 'తన కోపమే తన శత్రువు' అంటారు. 'విచక్షణా జ్యోతి.. కోపమనే సుడిగాలికి కొండెక్కుతుంది' అన్న అమెరికన్ తత్వవేత్త రాబర్ట్ ఇంగర్ సాల్ మాట అక్షర సత్యం. ఎర్రగా కాలిన నిప్పు కణికలను ఎవరిపైనైనా విసరాలనుకుంటే.. ముందు మన చెయ్యి కాలుతుందన్న విషయం మర్చిపోకూడదు. కోపం భయం మధ్య సంబంధం చాలా సంక్లిష్టమైనది.. సహజమైనది. అది లింగవివక్షనూ వదిలిపెట్టలేదు. తత్వవేత్త మార్తా నస్బామ్ 'యాంగర్ అండ్ ఫర్గివ్‌నెస్'లో రాసినట్లుగా.. 'మగ' అనే లేబుల్ వేయబడిన శిశువు ఏడుపు సాధారణంగా కోపంగా వున్నట్లు అర్థం చేసుకుంటారు. కానీ ఏడుస్తున్న ఆడపిల్ల 'భయం'తో ఏడుస్తున్నట్లుగా పరిగణించబడుతుంది. ఇక్కడ ఏడుస్తున్న చర్య ఒక్కటే. వివరణ మాత్రం లింగపరమైనది. కోపంగా వున్న స్త్రీ ఉన్మాదంగా వుంటుంది. ఆమెలో ఏదో తప్పు వుంది. అదే కోపంగా వున్న పురుషుడు వీరుడు. ఈ వివక్ష సమాజ దృక్కోణంలోనే కాదు, కోపం వ్యక్తీకరణలోనూ వేళ్లూనుకుంది.

కోపం, పగ, ద్వేషం..వంటి వాటిని బలమైన అంశాలుగా సినిమాల్లో, కథలు, పురాణాల్లో చూస్తాం. అన్యాయాన్ని సరిచేయడం, న్యాయాన్ని పరిరక్షించడం ఒక భాగం. అయితే, పగ తీర్చుకోవడం అనేది ధైర్యానికి సూచిక అనుకుంటారుగానీ, వాస్తవానికది భయానికి ప్రతీక. తన సోదరికి జరిగిన అవమానానికి ప్రతీకారం తీర్చుకోవాలన్న రావణుడి ప్రయత్నం లంక నాశనానికి కారణమైంది. 'ప్రతి మనిషిలోనూ 160 రకాల భయాలుంటాయి' అంటాడు మనస్తత్వ శాస్త్ర పితామహుడు సిగ్మండ్ ఫ్రాయిడ్. ఏదోక విషయంలో అతిగా భయపడేవాళ్లే ఎక్కువ కోప్పడతారన్నది నిరూపితమైన అంశం. ఔరంగజేబు అప్పుడెప్పుడో ఏదో చేశాడని, ఇప్పుడు పగ తీర్చుకోవాలనుకోవడం, ఆతని సమాధి తవ్వేయాలనుకోవడం అంటే%ౌ% భయం వల్ల కాక మరేమిటి? దేశ జనాభాలో మైనారిటీగా వున్న ముస్లిం, మైనారిటీల పట్ల అంత భయం ఎందుకు? చేతగానితనాన్ని, అసమర్థతని కప్పిపుచ్చుకోడానికి ప్రజల దృష్టి మళ్లించడానికి భయంతో చేస్తున్న ఎదురుదాడి తప్ప మరోటి కాదు.



నెల్సన్ మండేలా తన జీవితమంతా నిర్బంధంలోనే గడిపారు. ఆయన బయటికి వచ్చిన తర్వాత దీనికి కారణమైన వారిపై తప్పుడు కేసులు పెట్టి, పగ తీర్చుకునే ప్రయత్నం చేయలేదు. దానికి ప్రత్యామ్నాయంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం, దాని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారు. అందువల్లే ఆయన ప్రపంచ ప్రఖ్యాతి పొందారు. నోబెల్ శాంతి పురస్కారం అందుకున్నారు. గాంధీ హిందూ మతానికి ఏదో ద్రోహం చేశాడన్న పేరుతో గాడ్సే ఆయన్ని కాల్చి చంపాడు. నిజానికి మత ఘర్షణల చిచ్చు నుంచి భారతదేశాన్ని కాపాడినందుకు ఆయనంటే వాళ్లకి భయం. కోపం, పగ, ద్వేషం నుంచి మానవత్వ విలువలు పెరగవు. కోపం మానవత్వాన్ని హరిస్తుంది. విచక్షణ మందగిస్తుంది. అప్పుడిక మనిషి పశుప్రాయుడే. ఇదొక ఆటవిక లక్షణం మాత్రమే. ఈ తరహా జంతు లక్షణాలను గొప్పగా చిత్రీకరించుకొని సినిమాల్లోనే కాకుండా జీవితంలో కూడా ఆ కోపం ప్రదర్శించకపోతే నువ్వేదో చేతగాని వాడనుకుంటారేమోనన్న భయం. కోపం యొక్క గుండె తరచుగా ప్రతీకారాన్ని కోరుకుంటుంది' అంటారు నస్బామ్. ఈ మానవ బలహీనతను తమ రాజకీయ ప్రయోజనాలకు రెచ్చగొట్టి వాడుకోజూసే వారిలో మానవత్వం వుంటుందా? వారిని నాగరికులుగా పరిగణించగలమా?

## మామిడి బొప్పాయి సలాడ్



కావలసిన పదార్థాలు సన్నగా తరిగిన మామిడి పండు, బొప్పాయి పండు ముక్కలు : ఒక కప్పు చొప్పున, పచ్చిమిర్చి : రెండు, కొత్తిమీర తురుము: ఒక టీస్పూన్, వేయించిన పల్లీలు : పావు కప్పు, ఉప్పు : తగినంత, ఆలివ్ ఆయిల్ : రెండు టీస్పూన్లు, మిరియాల పొడి : పావు టీస్పూన్, వెల్లుల్లి రెబ్బలు : నాలుగు, తెల్ల నువ్వులు : రెండు టీస్పూన్లు. తయారీ విధానం ఒక గిన్నెలో మామిడి, బొప్పాయి ముక్క ల్ని వేసి, చిన్నగా తరిగిన పచ్చిమిర్చి ముక్కలు, కొత్తిమీర తురుము, వేయించిన పల్లీలు, తగినంత ఉప్పు, ఆలివ్ ఆయిల్, మిరియాల పొడి, తురిమిన వెల్లుల్లి వేసి బాగా కలపాలి.

## రోజూ గుప్పెడు నట్స్‌ను తింటే ఇన్ని ఉపయోగాలు ఉన్నాయా..?

### ఇవి తెలిస్తే వెంటనే తినడం మొదలు పెడతారు..!

బాదంపప్పు, జీడిపప్పు, పిస్తా, వాల్ నట్స్. ఇలా మనకు తినేందుకు అనేక రకాల నట్స్ అందుబాటులో ఉన్నాయి. కానీ ధర ఎక్కువ ఉ ంటుందని, లేదా మరేదైనా ఇతర కారణాల వల్ల ఈ గింజలను చాలా మంది తినడం లేదు. కానీ వాస్తవానికి ఈ గింజలను తింటే మనకు ఎన్నో లాభాలు కలుగుతాయి. వీటిన్నింటినీ కలిపి రోజుకు గుప్పెడు మోతాదులో రాత్రి పూట నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం తినాలి. ఇలా ఈ గింజలను తినడం వల్ల మనకు ఎన్నో లాభాలు కలుగుతాయి. నట్స్ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వీటిల్లో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్లు, మినరల్స్ అధికంగా ఉంటాయి. ముఖ్యంగా బాదం, జీడిపప్పు, పిస్తా, వాల్ నట్స్, పల్లీలు వంటి గింజల్లో ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి.

గుండె ఆరోగ్యానికి..: చేపలను తినడం వల్ల లభించే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఈ గింజల్లోనూ ఉంటాయి. అందువల్ల చేపలను తినలేని వారికి ఈ గింజలు మంచి ఆహారం అని చెప్పవచ్చు. ఈ గింజల్లో కొలెస్ట్రాల్ ఉండదు. కానీ వీటిల్లో కొలెస్ట్రాల్ ఉంటుందని, అది గుండెకు హాని చేస్తుందని అనుకుంటారు. అందులో ఎంత మాత్రం నిజం లేదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. అలాగే ఈ నట్స్‌ను మోతాదులో తింటేనే అనేక ప్రయోజనాలు కలుగుతాయి. దేన్నీ అతిగా తినరాదు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఈ నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల శరీరంలో ఉండే ఎల్‌డీఎల్ (చెడు కొలెస్ట్రాల్) తగ్గుతుంది. హెచ్‌డీఎల్ (మంచి కొలెస్ట్రాల్) పెరుగుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

జీర్ణ సమస్యలకు..: నట్స్‌లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీని వల్ల హార్ట్ ఎటాక్ రాకుండా ఉ ంటుంది. నట్స్‌లో ఉండే పీచు బరువు తగ్గడానికి సహాయం చేస్తుంది. ఈ నట్స్‌ను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో జంక్ ఫుడ్ జోలికి వెళ్లరు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. నట్స్‌ను తినడం వల్ల జీర్ణ క్రియ మెరుగు పడుతుంది. జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. వీటిల్లో ఉండే ఫైబర్ గ్యాస్, అసిడిటీ, మలబద్దకం, అజీర్తి వంటి సమస్యలను తగ్గిస్తుంది. నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే డయాబెటిస్ వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది.

విటమిన్ ఇ అధికం..: నట్స్‌లో విటమిన్ ఇ సమృద్ధిగా ఉంటుంది. ఇది రక్త నాళాల్లో కొవ్వు చేరకుండా చూస్తుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాదు. పక్షవాతం వంటి జబ్బులు రాకుండా నివారిస్తుంది. నట్స్‌లో వృక్ష సంబంధ స్టెరాల్స్ అనే సమ్మేళనాలు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ తగ్గేందుకు దోహదం చేస్తాయి. గింజల్లో ఉండే ఎల్–ఆర్గినైన్ అనే సమ్మేళనం రక్త నాళాలను సాగేలా చేస్తుంది. దీంతో రక్త నాళాలు గట్టి పడకుండా ఉంటాయి. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఈ విధంగా పలు



నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. అయితే అన్ని నట్స్‌ను తినకపోతే ఏదైనా ఒక రకానికి చెందిన నట్స్‌ను అయినా రోజూ గుప్పెడు మోతాదులో తినే ప్రయత్నం చేయాలి. దీంతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# ఖాదీ పరిశ్రమను కాపాడరా...?

"మేక్ ఇన్ ఇండియా–మేడ్ ఇన్ ఇండియా, విదేశీ వద్దు–స్వదేశీ ముద్దు" ఇదీ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ స్లోగన్. బహిరంగ సభలు, మన్‌కీ బాత్ లాంటి వేదికలపై ఉత్సాహంగా, ఆకట్టుకునేలా ప్రసంగిస్తారు. మన ప్రధాని మాటలకు అర్థలు వేరులే.అన్నట్లుగా ఆచరణలో కనబడుతుంటుంది. ఇందుకు తెలంగాణలోని ఖాదీ వస్త్ర పరిశ్రమనే ఉదాహరణ. స్వాతంత్రానికి ముందు, ఆ తరువాత 2014 వరకు ఆదరణ లభించిన ఖాదీ పరిశ్రమ..నేడు మూసివేత దిశలో కొట్టుమిట్టాడుతోంది. చాలాచోట్ల వస్త్ర పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం నుండి ఆదరణ, ప్రోత్సాహకాలు లేక ఉత్పత్తులు సాగించలేని దుస్థితికి నెట్టవేయబడ్డాయి. స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో 1919లో బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ఏర్పడ్డ ఖాదీ వస్త్ర పరిశ్రమకు 1948 వరకు మహాత్మా గాంధీ ప్రాతినిధ్యం వహించారు. ఆ తరువాత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు ఖాదీ పరిశ్రమకు అధ్యక్షులుగా ఉన్నారు. దేశ వ్యాప్తంగా ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్ కమీషన్ (కేవీఐసీ), ఖాదీ బోర్డులు ఏర్పాడ్డాయి. వస్త్ర ఉత్పత్తితో గ్రామాల్లో ప్రారంభమైన కుటీర పరిశ్రమ ఇతర రంగాలకు విస్తరించింది. ఖాదీ కమీషన్ కిందనే సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాడ్డాయి. వాటికి నలభైశాతం రాయితీలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే.. బడా కార్పోరేట్, విదేశీ వస్త్ర పరిశ్రమలు ఏర్పాడ్డాక..చిన్న, మధ్య తరహా కుటీర వస్త్ర పరిశ్రమ కుదేలైంది. ఇందులో మొదటి వేటు ఖాదీ పరిశ్రమపైనే పడింది. నాణ్యమైన పత్తి నుండి దారంగా (చేతి ద్వారా స్పిన్నింగ్), ఆ తరువాత మగ్గం ద్వారా ఖద్దరు వస్త్రాన్ని ఉత్పత్తి చేసి ఆయా ప్రాంతాల్లో అమ్మకాలు సాగించే వావిలాల, మెట్‌పల్లి ఖాదీ సంస్థలు..కార్పోరేట్ పరిశ్రమలతో పోటీ పడలేక, కేంద్ర ప్రభుత్వం నుండి ప్రోత్సాహం లేక మూసివేత దశకు చేరుకున్నాయి. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం వావిలాలలోని ఖాదీ పరిశ్రమకు దేశ వ్యాప్త చరిత్ర ఉంది. ఈ ఖాదీ సంస్థకు మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు, మాజీ ఎంపీలు కెప్టెన్ లక్ష్మికాంతారావు, వొడితెల రాజేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ రెడ్డి అధ్యక్షులుగా వ్యవహరించారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ, పీవీ కూతురు వాణీదేవి ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. గతంలో ఇక్కడ ఉత్పత్తి అయిన జాతీయ జెండా ఎర్రకోటపై రెపరెపలాడేది. ఇక్కడి ఖద్దరు వస్త్రాలు ఇరత రాష్ట్రాల్లో ప్రాచూర్యం పొందేవి. గతంలో వేల సంఖ్యలో ఉన్న కార్మికులు..ఇప్పుడు కనీసం యాభై మంది కూడా పని చేయని పరిస్థితి నెలకొంది. దీంతో ప్రస్తుతం ఈ ఖాదీ పరిశ్రమ మూసివేత దశలో ఉంది. రెండేండ్లుగా కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన మార్కెటింగ్ డెవలాప్‌మెంట్ అసిస్టెన్స్ (ఎండీఏ) ఇతర నిధులు రావడం లేదని ఇక్కడి కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెట్‌పల్లి ఖాదీ పరిశ్రమ కూడా బారీస్థాలు ఎదుర్కొంటుంది.




# ఆర్థిక సర్వే అంచనాలను వాస్తవ వృద్ధి అధిగమిస్తోంది!

మనదేశ ఆర్థిక వృద్ధి గణాంకాలను పరిశీలిస్తే, ఆర్థిక సర్వేలో ప్రకటించిన అంచనాలను తరచుగా అధిగమిస్తున్నాయి. బడ్జెట్ ముందస్తు పత్రం (ప్రీ–బడ్జెట్ డాక్యుమెంట్)లో అంచనా వేసిన 6.3–6.8% వృద్ధికి మించి 2025–26 ఆర్థిక సంవత్సరంలో 7.4% వృద్ధిరేటు నమోదవుతుందని అంచనా. 2023–24 ఆర్థిక సర్వేలో జీడీపీ వృద్ధి 6–6.8 శాతమని అంచనా వేయగా, అది 9.2 శాతంగా నమోదైంది. 2024–25లో మాత్రం ఆర్థిక సర్వే అంచనా 6.5–7 శాతానికి అనుగుణంగా, 6.5 శాతంగా నమోదైంది. 2022–23లో లక్ష్యం నెరవేరలేదు.

వాస్తవిక ఆర్థిక వృద్ధి 7.65% ఉండగా, ఆర్థిక సర్వే అంచనా 8–8.5 శాతంగా ఉంది. 2021–22లో కొవిడ్ కారణంగా ఆర్థిక సర్వే ఎలాంటి అంచనాలను వేయలేదు. కానీ బేస్ ప్రభావం కారణంగా 9.7% వృద్ధి నమోదైంది. 2020–21లో కొవిడ్ ప్రభావం, తదనంతర లాక్‌డౌన్‌ల కారణంగా 5.8% ప్రతికూల వృద్ధి నమోదైంది. ఫిబ్రవరి 1న ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుండగా, దీనికి ఒకరోజు ముందు ఆర్థిక సర్వేను వెల్లడిస్తారు.



## ఆల్ టైం కనిష్టానికి ఇరాన్ కరెన్సీ.. డాలరుకు 15 లక్షల రియాల్స్



ఇరాన్ కరెన్సీ అయిన ఇరానియన్ రియాల్ మళ్లీ భారీగా పడిపోయింది. ఓపెన్ మార్కెట్‌లో ఒక అమెరికన్ డాలర్‌కు ఆల్ టైమ్ కనిష్టంగా సుమారు 14.7 లక్షల నుంచి 15 లక్షల రియాల్స్ వరకు డౌన్ అయింది. ఇది ఇరాన్ చరిత్రలోనే అత్యల్ప స్థాయి కావడం గమనార్హం. 2025 చివరితో పోలిస్తే రియాల్ విలువ దాదాపు 20 నుంచి 30 శాతం వరకు పడిపోయింది. అయితే ఇరాన్ సెంట్రల్ బ్యాంక్ ప్రకటించే అధికారిక రేటు సుమారు 42 వేల రియాల్స్‌గా ఉన్నప్పటికీ, ఆ రేటును సాధారణంగా ఎవరూ ఉపయోగించరు.

దేశంలో వాస్తవంగా జరిగే లావాదేవీలు అన్నీ ఓపెన్ మార్కెట్ రేటు ప్రకారమే జరుగుతున్నాయి. ఇరాన్ కరెన్సీ పతనానికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా అమెరికా సహా పశ్చిమ దేశాల ఆర్థిక ఆంక్షల వల్ల ఇరాన్‌కు చమురు ఎగుమతులు తగ్గాయి. విదేశీ కరెన్సీ దేశంలోకి రావడం బాగా తగ్గిపోయింది. మరోవైపు దేశంలో ద్రవ్యోల్బణం తీవ్రంగా పెరిగింది. 2025 డిసెంబర్ నాటికి ఇన్‌ఫ్లేషన్ 40 శాతానికి పైగా ఉండగా, ఆహార పదార్థాల ధరలు 70 శాతం కంటే ఎక్కువగా పెరిగాయి. ధరల పెరుగుదలతో ప్రజలు ఆందోళనకు గురై దేశవ్యాప్తంగా నిరసనలు కూడా చేశారు. ప్రభుత్వం తీసుకున్న కొన్ని ఆర్థిక నిర్ణయాలు, సబ్సిడీల తగ్గింపు, ఫారెక్స్ నియమాల్లో మార్పులు కూడా పరిస్థితిని మరింత దిగజారేలా మార్చాయి. ఇది సాధారణ ప్రజలపై తీవ్ర ప్రభావం చూపుతోంది.

ఒక డాలర్‌కు 15 లక్షల రియాల్స్ అంటే దిగుమతి చేసుకునే ఆహారం, మందులు, టెక్నాలజీ వస్తువుల ధరలు భారీగా పెరిగిపోయినట్టేనని నిపుణులు చెబుతున్నారు. బ్రెడ్, మాంసం, ఔషధాలు వంటి అవసరమైన వస్తువులు కూడా సామాన్యులకు అందని స్థితికి చేరుతున్నాయి. ఇరాన్ ఇప్పుడు హైపర్ ఇన్‌ఫ్లేషన్ దశకు చేరిందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. అందుకే ప్రజలు తమ డబ్బు విలువ కాపాడుకోవడానికి డాలర్లు, బంగారం, క్రిప్టో కరెన్సీల్లో పెట్టుబడి పెడుతున్నారు. ప్రభుత్వం, సెంట్రల్ బ్యాంక్ మాత్రం దీనిని సహజ ప్రక్రియగా చెబుతున్నా, ఆర్థిక నిపుణులు ఇది తీవ్రమైన ఆర్థిక సంక్షోభమని, రాబోయే రోజుల్లో మరిన్ని నిరసనలకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. మరోవైపు ఇరాన్ రియాల్ ప్రపంచంలోనే అతి తక్కువ విలువ గల కరెన్సీల జాబితాలో ఒకటిగా చేరింది.


# ఇండిగో గుత్తాధిపత్యంపై మళ్లీ ప్రశ్నలు

ఇటీవల ఇండిగో విమానాల సంఘటన భారతదేశంలో ప్రపంచీకరణ, పెట్టుబడిదారీ వర్గం పాలక వ్యవస్థల పనితీరుపై అనేక ప్రశ్నలను మరోసారి లేవనెత్తింది. గత దశాబ్దాలలో ప్రయాణీకులు ఇలాంటి అస్తవ్యస్తమైన పరిస్థితిని ఎప్పుడూ ఎదుర్కోలేదు. లగేజీ కౌంటర్లలో లగేజీని అప్పగించిన తర్వాత కూడా ఫ్లైట్లు రద్దు కావడం, ఆపై ప్రయాణీకులకు తమ లగేజీ దొరక్కపోవడం లాంటి సంఘటనలు ప్రజలకు నోట్ల రద్దు నాటి అస్తవ్యస్తతను మరోసారి గుర్తు చేశాయి. ఎక్కడి వారు అక్కడే గప్చుప్ అయ్యే పరిస్థితి దాపురించింది. ఇది కేవలం ఒక్క విమాన సంస్థ వైఫల్యం అని గానీ, ప్రస్తుత పాలకవర్గం గత విధానాలపై నింద వేసి తప్పించుకు నేంత తేలికైన సమస్య కాదు. ఒక్క నవంబర్లోనే దాదాపు 900 కంటే ఎక్కువ విమానాలను ఇండిగో రద్దు చేసింది. ఆ తర్వాత డిసెంబర్ 6న 1600 ఫ్లైట్లు, డిసెంబర్ 7న 850 ఫ్లైట్లను రద్దు చేయడం చూస్తే, ఇంతటి అధిక స్థాయిలో సర్వీస్ లోపాలు, నియంత్రణలో వైఫల్యాలు భారత ప్రజలు గతంలో ఎప్పుడూ విన్నది లేదు. సాధారణ ప్రజలు, మధ్యతరగతి ఇప్పటికే భారతీయ రైల్వేలపై ఆశలు వదులుకున్నారు. గత బాలసోర్ రైలు సంఘటన గాయం ఇంకా ప్రజల జ్ఞాపకాల నుండి చెరిగి పోలేదు. రైల్వే సేవలలో నాణ్యతా ప్రమాణాలు అత్యంత దిగువ స్థాయిలో ఉన్నాయనేది ప్రయాణీకులందరికీ అనుభ వమే. ఒక్కొక్క సేవను కార్పొరేట్ కాంట్రాక్టుల గుప్పెట్లో పెట్టిన తర్వాత రైల్వే సేవలు మరింత దారుణంగా మారి పోయాయి. రైలు బోగీల్లో కంపుకొట్టే దుర్గంధాన్ని భరించక తప్పని పరిస్థితి. దానికి తోడు గంటల కొద్దీ రైళ్ల ఆలస్యం వర్ణనాతీతం. తక్కువ జీతాలు తెచ్చుకునే కార్మికులకు రైల్వే తప్ప మరో మార్గం లేదు.. ఈ విపత్కర సంధి దశలో మధ్యతరగతి ప్రజలు, కాస్త ఎక్కువ డబ్బులు ఇచ్చి అయినా సరే, విమాన సేవల్ని కొనుగోలు చేయాలని ఆశించారు. ఒకప్పుడు ధనిక వర్గానికి మాత్రమే పరిమితమైన విమాన ప్రయాణాన్ని, ఇండిగో వంటి కంపెనీలు చవకగా అందించడంతో, రైల్వేలపై అసంతృప్తితో ఉన్న మధ్యతరగతి వర్గం విమానాలపై ఆధారపడటం మొదలుపెట్టింది. సరిగ్గా ఇదే సమయంలో, ఇలాంటి వర్గంతో భారతదేశంలో వ్యాపారం చేసి భారీ లాభాలను ఆర్జించవచ్చని భావించిన ఇండిగోకు మార్గం సుగమం అయింది. ఈ రెండు అంశాలు కలసి ఇండిగోకు గోల్డెన్ ఏజ్ను అందించాయి.. 1990లో ప్రారంభమైన ప్రపంచీకరణతో, పాలకవర్గాలు దేశ ఆర్థిక విధానాలను పెట్టుబడిదారీ వర్గానికి అనుకూలంగా మార్చడం మొదలుపెట్టాయి. ఇటీవల అది వేగం అందుకుంది. ఇటీవల ఎల్ఐసీ తన నిధుల్ని భారీగా ఒక ప్రత్యేక కంపెనీ బాండ్ల కొనుగోలులో వినియోగించిందనే చర్చ కొనసాగుతుంది. అయితే ఎల్ఐసీ ఆ విమర్శను తిప్పి కొట్టినప్పటికీ, ప్రజల మెదళ్లలో సందేహాలు లేకపోలేదు. జియో ఉచిత సేవలతో టెలిఫోన్ రంగం ఒకటి రెండు సంస్థల చేతుల్లోకి వెళ్లినట్టుగానే, 'పెద్ద చేప చిన్న చేపను తినేసే' గుత్తాధిపత్యం ప్రతి రంగంలోనూ మొదలైంది. చివరకు లేబర్ కోడ్లలో మార్పులతో మొత్తం పారిశ్రామిక వాతావరణం కూడా పెట్టుబడిదారీ వర్గానికి అనుకూలంగా మారబోతోంది. శ్రమ దోపిడీ ఏ స్థాయిలో కొనసాగించినా సరే, శ్రామికుడిని 12 గంటలు పని స్థలాల్లో పనిచేయించినా సరే సమ్మెలను అంగీకరించేది లేదనే పరిస్థితి మెల్లమెల్లగా శిలాశాసనం కాబోతుందా? తక్కువ జీతాలు తెచ్చుకునే కార్మికులకు రైల్వే తప్ప మరో మార్గం లేదు.. ఈ విపత్కర సంధి దశలో మధ్యతరగతి ప్రజలు, కాస్త ఎక్కువ డబ్బులు ఇచ్చి అయినా సరే, విమాన సేవల్ని కొనుగోలు చేయాలని ఆశించారు.

# కొత్త ఒరవడులు – అల్లం రచనలు


సాధారణంగా కథల పాఠకులు కొత్తదనం కోరుకుంటారు. ఇది గ్రహించే కథా రచయితలు పాఠకులను తమ కథల పట్ల ఆసక్తిని పెంపొందించే కథా వస్తువులను ఎంచుకునే ప్రయత్నం చెయ్యడం కద్దు. దీనిని పూర్తిగా అర్థం చేసుకుని తెలుగు కథా రచనలో కొత్త ఒరవడిని సృష్టించా డు అల్లం శేషగిరిరావు. ఎన్నో కథలు వచ్చాయి కాని తెలుగులో వేట గురించి కథలు అల్లం శేషగిరిరావు రాసేవరకూ రానేలేదని చెప్పవచ్చు. అడవిలోని క్రూర మృగాల ప్రాకృతిక ధర్మాలను కథా వస్తువుగా తీసుకున్నా , మానవ మానసిక స్థితిని నిగూఢంగా సూచించడమే ఆయన రచనా లక్ష్యంగా ప్రస్ఫుటం అవుతుంది. మామూలుగా కాక, అయన కథలను విశ్లేషణా పరంగా ఆలోచనకు భూమిక చేశాడు. అల్లం శేషగిరిరావు (డిసెంబర్ 9, 1934 – జనవరి 3, 2000) ప్రముఖ తెలుగు కథా రచయిత. 1934, డిసెంబర్ 9 న ఒడిశా (నాటి ఒడిషా) లోని గంజాం జిల్లాలో జన్మించాడు. శేషగిరి రావు కథలు తమాషాకు రాసిన కథలు కావు. జీవితం గురించి రచయిత తీవ్ర ఆలోచన, లోతుగా పరిశీలన, జీవితంలో అన్యాయాల గురించి ఆందోళన, వేటకథల నేపథ్యంగా అర్థం చేసుకోవచ్చు. వేటాడడం, అడవి మృగాల స్వభావం, సహజ లక్షణం. ప్రాకృతిక ధర్మం కూడా. సంస్కార వంతుడైన మనిషి మృగంలా మారి బలహీనుణ్ని పీక్కుతినే అరాచ కత్వం, బడుగుల మూలుగులను పీల్చేసే బలాధిక్యతల గురించి నిక్కచ్చిగా, నిజాయతీగా మాట్లాడే కథలు తెలుగులో తక్కువ కనిపిస్తాయి. అలాంటి అరుదైన కథలను పాఠకులకు అందించి, ఆలోచింప చేసిన రచయిత అల్లం శేషగిరిరావు. ఆయన తెలుగు హెమింగ్వే గా లబ్ధ ప్రతిష్టులు. తరాలు మారినా, కాలంలో మార్పు వచ్చినా, అలనాటి నుండి సామాజిక పరిస్థితులలో ఆశించిన మార్పు రానేలేదు. బలవంతుడు, బలహీనునిపై, నిస్సహాయతలపై ఆధిపత్యం కొనసాగుతూనే ఉంది. నాగరిక ముసుగులో దాగిన ఈ అమానవీయతను ఉన్నది ఉన్న ట్టుగా చూపెడతాయి శేషగిరిరావు కథలు. ఇవి మనిషిలోని జంతు ప్రవృత్తిని తేటతెల్లం చేస్తాయి. ఎవరూ చూడని కొత్తకోణాన్ని దర్శించేందుకు వీలు కల్పిస్తాయి. కొత్త ఎత్తుగడ, ఉత్కంఠ, ఆసక్తికర ముగింపూ, అటవీ సంబంధ విశేషాలూ, జంతువుల సహజ ప్రవర్తనాస్థితి.. ఇలాంటి అంశాలతో ఈ కథలు పాఠకులను ఆగకుండా చదివింప జేస్తాయి.రైల్వేలో గుమాస్తాగా పని చేసిన అల్లం శేషగిరిరావు సమాజాన్ని నిశితంగా పరిశీలించిన తీరు అమోఘం, అద్వితీయం, అస మానం. మనుషుల ధోరణు ల్లోని మానవీయ, అమానవీయ కోణాలను, అంతః సంఘర్షణలను అయన అర్థం చేసుకని కథా వస్తువులుగా మలచు కున్నాడు. తాను చేసుకున్న అవగాహనకు తనదైన భాష, శిల్పాలను జోడించి పాఠకుల హృదయాలను అందిపుచ్చుకునే అద్భుత కథలు రాశాడు. 1980లో 'మంచి ముత్యాలు' పేరిట పుస్తక రూపంలో వచ్చాయి. మరిన్ని కథలను కలుపుకుని 'అరణ్య ఘోష'గా వెలువడ్డాయి. ఇటీవల కథా స్రవంతి (అరసం) వారు 'అల్లం శేషగిరిరావు కథలు' పేరిట ఎంపిక చేసిన వాటిని ప్రచురించారు. శేషగిరిరావు రాసినవి తక్కువే. వాటిలోనూ కొన్ని సుదీర్ఘంగా సాగుతాయి. అయితే.. విషయ ప్రాధాన్యం, వైవిధ్యం మూలంగా ఆ నిడివి పాఠకులను అంతగా బాధించదు. 'మృగ తృష్ణ, వఱడు, ది డెత్ ఆఫ్ ఎ మేనిటర్, జాతి కుక్క, పులి చెరువులో పిట్టల వేట, అశ్వమేథం, నరమేథం, చీకటి' తదితరాలు శేషగిరిరావు కథల్లో చెప్పుకో దగినవి. మనిషికి ప్రతిబింబాలు 'వఱడు' కథ 'దర్పణ్ సీరిస్'లో భాగంగా దూరదర్శన్‌లో సింగిల్ ఎపిసోడ్‌గా ప్రసారమైంది.

## ఎఫ్‌టీఏతో యూరప్‌లో భారతీయ ఐటీ సంస్థలకు మెరుగైన అవకాశాలు




ప్రతిష్టాత్మక ఇండియా–యూరోపియన్ యూనియన్(ఈయూ) స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) జరగడం పట్ల ఐటీ పరిశ్రమల సంఘం నాస్కామ్ హర్షం వ్యక్తం చేసింది. ఈ ఒప్పందం ద్వారా దేశంలోని టెక్ పరిశ్రమకు మెరుగైన ఈయూ మార్కెట్ యాక్సెస్ లభిస్తుంది. ప్రస్తుతం యూరప్ భారతీయ ఐటీ సేవల సంస్థలకు ఆశాజనకమైన కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది. టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్ లాంటి సంస్థలు విస్తరిస్తున్నాయి. ఎఫ్‌టీఏ ద్వారా ఆయా కంపెనీలకు మరిన్ని ఒప్పందాలను సాధించడానికి సహాయపడుతుంది. వస్తువులపై గణనీయంగా సుంకాలు తగ్గనున్నప్పటికీ, సేవల రంగ లాభాల వల్ల మార్కెట్లో మరింత యాక్సెస్ లభిస్తుందని, నిబంధనల సడలింపు కలిసొస్తుందని నాస్కామ్ అభిప్రాయపడింది. ముఖ్యంగా ఎఫ్‌టీఏ ఖరారు కావడంతో భారతీయ ఐటీ ప్రొఫెషనల్స్‌కు అవకాశాలు మెరుగుపడతాయి. స్కిల్స్ ఉన్న ఉద్యోగులను సులభంగా బదిలీ చేయవచ్చని, సేవలను సజావుగా సరిహద్దు దాటేందుకు, సురక్షితమైన డేటా సరఫరాకు వీలవుతుంది. ఈ ఒప్పందంలో టెక్నాలజీ చిన్న భాగం కాదని నిపుణులు అంటున్నారు. ఇది భారత్‌ను ప్రపంచ ఐటీ లీడర్‌గా గుర్తిస్తుంది. డిజిటల్ వాణిజ్యం, ఈ–సేవలు, డేటా భద్రత, డిజిటల్ అథంటికేషన్‌ను ప్రోత్సహిస్తుంది. భారతీయ టెక్ కంపెనీలు యూరప్ డిజిటల్ ఆర్థిక వ్యవస్థతో మరింత లోతుగా కనెక్ట్ అవ్వడానికి సహాయపడుతుందని నాస్కామ్ పేర్కొంది.

## కొత్త భారత్ యాత్ర ట్రావెల్ కార్డును విడుదల చేసిన క్విక్-కామర్...




ప్రముఖ క్విక్ కామర్స్ ప్లాట్‌ఫామ్ బ్లింక్‌ఇట్ కొత్త ట్రావెల్ కార్డును విడుదల చేసింది. తన ప్లాట్‌ఫామ్ ద్వారా భారత యాత్ర పేరుతో తెచ్చిన ఈ కార్డు నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్(ఎన్‌సీఎంసీ) ఆధారంగా పనిచేస్తుంది. బ్లింక్‌ఇట్ ఈ కార్డును ఢిల్లీ ఎన్‌సీఆర్, బెంగళూరు, ముంబై, చెన్నై, అహ్మదాబాద్‌లలో అందుబాటులోకి తెచ్చింది. దీని ధర రూ. 50 ఉంటుందని, ఎలాంటి కేవైసీ ప్రక్రియ అవసరం లేదని కంపెనీ తెలిపింది. ఇదే సమయంలో ఒక్కో సిటీలో ఒక్కో ట్రావెల్ కార్డుల అవసరాన్ని కూడా తొలగిస్తుందని బ్లింకిట్ మాతృ సంస్థ ఎటర్నల్ గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ)గా త్వరలో బాధ్యతలు స్వీకరించనున్న అల్బిందర్ దిండ్సా అన్నారు. ఇది రూపే ఆధారిత కార్డు, తక్షణం యూపీఐ టాప్–అప్ సౌకర్యంతో పనిచేస్తుంది. దేశంలో వివిధ నగరాల్లో మెట్రో, బస్సులు వంటి ప్రజా రవాణాలో కీలకంగా ఉంటుందని దిండ్సా వివరించారు. ఈ కార్డును భారత్ యాత్ర మొబైల్ అప్లికేషన్ ఉపయోగించి లింక్ చేయడం ద్వారా యాక్టివేట్ చేసుకోవచ్చు. ఇది ఐదేళ్ల కాలపరిమితితో వస్తుందని, వ్యాలెట్‌లో రూ. 2,000 వరకు యాడ్ చేసుకోవచ్చని బ్లింక్‌ఇట్ పేర్కొంది.

ప్రస్తుత దీన్ని ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై, అహ్మదాబాద్‌లోని మెట్రోలకు, ముంబై, చెన్నైలోని బస్సు ప్రయాణాలకు ఉపయోగించవచ్చు. భారత్ యాత్ర కార్డ్ ఈ–కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్‌లో కూడా అందుబాటులో ఉంది.

# రాజ్యాధికార' కోరిక, వాస్తవాలు



చర్చలలో, రచనలలో కొన్ని కొన్ని పదాలు ఎన్నిసార్లు దొర్లుతాయన్న దానిపై కొందరు లెక్కలు వేస్తుంటారు. అందువల్ల ఆ విషయం ఎంతగా ఆయా వర్గాల మనస్సులలో ఉందనేది అంచనాకు వస్తుంది. అటువంటి ఒక పదం 'రాజ్యాధికారం'. బహుశా దీనిని మొదటిసారి ప్రయోగంలోకి తెచ్చింది డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అయి ఉంటారు. అదెట్లున్నా ఆయన ఆ విషయమై చాలానే రాశారు. ఆ లక్ష్యసాధనకు ఒక పార్టీ కూడా ప్రారంభించారు. తన జీవితం 1956లోనే ముగియకుండా తగినంత కాలం కొనసాగి ఉంటే పరిస్థితి ఎట్లా ఉండేదోగాని, తర్వాత ఈ 70 ఏండ్లలో పలు ప్రశ్నలు ముందుకువచ్చాయి.

'రాజ్యాధికారం' అనే మాట ఇప్పుడు తరచుగా వినరావటమే గాక విస్తృతం కూడా అయింది. దళితులకు రాజ్యాధికారం, బీసీలకు రాజ్యాధికారం, బడుగులకు రాజ్యాధికారం, బహుజనులకు రాజ్యాధికారం అన్న విధాలుగా. ఈ వర్గాల జనసంఖ్య తెలంగాణలో అధికం గనుక ఇక్కడ కొంత ఎక్కువగా వినవస్తుంది. ఈ వర్గాల పరిస్థితులు, లక్ష్యాల గురించి స్వాతంత్ర్యానికన్న ముందునుంచి, నిజాం రాజ్యకాలం నుంచి మొదలుకొని సుమారు 80 సంవత్సరాలుగా పలువురు రాశారు, కృషిచేశారు, వేర్వేరు విధాలుగా కొన్ని ముందడుగులు కూడా వేశారు. అధికార సాధన లక్ష్యంతో పాటు ఆ వర్గాల సామాజిక సంస్కరణలు, పురోగతి కూడా వారి దృష్టిలో ఉండటం గమనించదగినది. అయితే, కాలక్రమంలో పరిస్థితులు ఏ విధంగా మారాయన్నది అర్థం చేసుకోవలసిన విషయం. అట్లా మారుతున్న పరిస్థితులలో ఈ వర్గాలకు 'రాజ్యాధికారం' అనేది సాధ్యమా? అయితే ఏ విధంగా? దశాబ్దాలు అయితే గడుస్తుండగా ఆ లక్ష్యం వైపు వారి పురోగతి ఏ విధంగాఉంది? అనేవి ప్రశ్నలు. ఈ చర్చలోకి వెళ్లేముందు ఒక విషయం చెప్పాలి. దానిని బట్టి విషయం గురించి, ఈ ప్రశ్నల గురించి కూడా పరిస్థితి కొంత అర్థం కావచ్చు. కొంతకాలం క్రితం నేను, మరొక జర్నలిస్టు మిత్రుడు కలిసి ఇందుగురించి ఇంటర్వ్యూల సర్వే ఒకటి చేయాలనుకున్నాం. అందుకోసం ఎస్సీ (మాల, మాదిగ కూడా), బీసీ వర్గాలకు చెందిన ప్రముఖులు కొందరిని ఎంపిక చేశాం. ఆ ప్రముఖులలో అప్పటి మంత్రులు, ఇతర రాజకీయ నాయకులు, ప్రొఫెసర్లు, రచయితలు, యాక్టివిస్టులు, మహిళలు ఉన్నారు. వారందరిని ఒక్కొక్కరుగా మాత్రమే కలవాలని, తగినంతసేపు (కొద్ది గంటలైనా) మాట్లాడాలని, అందరికీ ఒకేవిధమైన ప్రశ్నలు వేయాలని, వాటికి సమాధానాలను వినటం తప్ప ఎదురు ప్రశ్నలు, వాదనలు చేయరాదని నిర్ణయించుకున్నాం. మా సర్వే సుమారు మూడు నెలల పాటు సాగింది. మా ప్రశ్నలు ఈ విధంగా ఉన్నాయి. 1.రాజ్యాధికారం అంటే ఏమిటి?, 2.రాజకీయాధికారం అంటే ఏమిటి?, 3.రెండూ ఒకటేనా, వేర్వేరా?, 4.ఒకటైతే ఏ విధంగా, వేర్వేరు అయితే ఏ విధంగా? 5.ఈ వర్గాలకు ప్రస్తుత పార్టీ వ్యవస్థలలో, ప్రభుత్వాలలో పదవులు లభిస్తే అది రాజకీయాధికారం అవుతుందా, రాజ్యాధికారం కూడానా? 6.రాజ్యాధికారమన్నది వేరైతే దాని సాధనకు ప్రణాళిక, కార్యాచరణ ఏమిటి?, 7.ఆ లక్ష్యన్ని మాలలు, మాదిగలు, బీసీలు, గిరిజనులు, మైనారిటీలు విడివిడిగా సాధించుకోగలరా? పరస్పర ఐక్యత అవసరమా?, విడివిడిగా అయితే ఏ విధంగా?, ఐక్యతతో అయితే అందుకు ప్రణాళిక ఏమిటి?, ఇంతవరకు కార్యాచరణ ఏమిటి?, 8. రాజకీయాధికారం లేదా రాజ్యాధికారం సాధిస్తే అప్పుడు ఈ వర్గాలకు, తక్కిన సమాజానికి భవిష్యత్తు నిర్మాణం కోసం రాజకీయ, ఆర్థిక, సామాజిక ప్రణాళికలు ఏమిటి? ఏ ప్రాతిపదికపై ఈ వర్గాలను సమీకరిస్తారు? మా ప్రశ్నలకు సమాధానంగా ఆయా ప్రముఖుల నుంచి లభించిన సమాధానాలు ఈ విధంగా ఉన్నాయి. వాటిని వివరించేందుకు ఎక్కువ వాక్యాలు రాయనవసరం లేదు కూడా. వారిలో ఇద్దరు ముగ్గురికి తప్ప అసలు రాజకీయాధికారం, రాజ్యాధికారం అనేవి వేర్వేరు అన్నది తెలియదు. ఈ వర్గాల వారికి కొన్ని పదవులు లభిస్తే అంతమాత్రాన అది రాజ్యాధికారం కాకున్నా కనీసం రాజకీయాధికారం అయిపోతుందా అనే ప్రశ్నపై కూడా స్పష్టత లేదు. ఇక తక్కిన ప్రశ్నలు వారి మనసులలోకే ఎప్పుడూ వచ్చినట్టు లేవు. ఇద్దరు ముగ్గురి మాటలను బట్టి మాత్రం అర్థమైంది ఏమంటే, తక్కినవన్నీ జరగటం, లక్ష్యసాధనలు వాంఛనీయమే అయినా అవన్నీ ఆచరణ సాధ్యమని వారు భావించటం లేదు. అందువల్ల, నినాదం ఎంత గొప్పగా ఇచ్చినా, ఉన్నత వర్గాలను ఆశ్రయించగా లభించే పదవులతో సంతృప్తి చెందటం వరకే వారి లక్ష్యం. కోరికలకు, లక్ష్యలకు, నినాదాలకు, అవగాహనలకు, కార్యాచరణకు మధ్యగల వ్యత్యాసాలను దీన్నిబట్టి సూక్ష్మరూపంలో అర్థం చేసుకోవచ్చు. ఈ వర్గాలు అన్నింటికీ సమష్టిగా కాదు గాని, కొన్నింటికి, రాజ్యాధికారం కాకున్నా రాజకీయాధికారం లభించిన సందర్భాలు మన దేశంలో కొన్ని ఉన్నాయి. ఉదాహరణకు యూపీ, బీహార్, తమిళనాడు వంటివి. అక్కడ కూడా రాజకీయాధికారం ఈ వర్గాలలోని కొన్ని కులాలకు, ఆ కులాలలోనూ బలీయమైన శ్రేణులకు లభించింది. అంతే తప్ప, వనరులు, ఉత్పాదనలు, వాటి నియంత్రణలు, రాజకీయ పాలనతో కూడిన సర్వం సహాధిపత్య రాజ్యాధికారం కాదు. ఆ వర్గాలకు చెందిన అన్ని శ్రేణులకు అంతకన్న కాదు. ఆ నాయకత్వాలకు అటువంటి మౌలిక దృష్టి లేనే లేదు. సమష్టి దృష్టి, సంకల్పం, ఐక్యతలూ లేవు. ఆ విధంగా వారిది తమకు మాత్రమే పరిమితమైన పాక్షకమైన రాజకీయాధికారం అయింది తప్ప రాజ్యాధికారం ఎప్పుడూ కాలేదు. ఈ స్థితి బీసీ పార్టీలకు, బీఎస్పీ వంటి దళిత పార్టీకి కూడా వర్తించింది. ఆ విధమైన పునాదులు, సమగ్రతలు లేనందువల్లనే బలహీనతలు చోటుచేసుకొని ఎవరి రాజకీయాధికారం కూడా సుస్థిరం కాకుండా పోయింది. ఇక రాజ్యాధికారం మాట ఊహలోకే రాలేదు. ఆ వైఫల్యాల శూన్యంలోకి ఈ లక్ష్యలన్నింటికి బద్ధ విరోధి అయిన పార్టీలు వచ్చి చేరుతున్నాయి. అందుకు రుజువులను అవే యూపీ, బీహార్‌లలో చూడవచ్చు. ఆ పరిణామాలలోని వ్యంగ్య వైభవం ఏమంటే, తమ వైఫల్యాల కారణంగా పతనమైన రాజకీయాధికార పార్టీలు, అవే బద్ధ విరోధి పార్టీలకు దాసోహమనే దుస్థితి వచ్చింది. అది, ఆ కనీసపు రాజకీయాధికారాన్ని అయినా స్వయంగా సాధించుకోలేక, తమ విరోధులపై ఆధారపడి అన్న మాట. పెక్కు భంగుల్ వివేక భ్రష్ఠ సంపాతముల్ అన్నవిధంగా. ఇప్పుడు, గతంలోని ఉమ్మడి ఏపీ, ఆ తర్వాత రెండు రాష్ట్రాల విషయానికి వద్దాం. మొదట చెప్పుకొన్నట్టు దళితులు, బడుగులు అనే ఆలోచనలు, చర్యలు స్వాతంత్ర్యానికి ముందునుంచి ఉన్నవే. కానీ, ఆ తర్వాత పదవీ అవకాశాలు, ఆర్థికావకాశాలు కనిపిస్తుండటంతో అవన్నీ అటువంటి అవకాశాలను పొందటం వైపు మాత్రమే మళ్లసాగాయి. రిజర్వేషన్లు అందుకు తోడయ్యాయి. రాజకీయంగా మరిన్ని పార్టీల రాకతో అవకాశాలు అన్నివైపుల నుంచి కనిపించాయి. ఎటువైపు అవకాశం లభిస్తే అటు మారటమూ జరగసాగింది. ఆ క్రమంలో రాజకీయంగా, ఆర్థికంగా సొంతానికి లాభపడటమంటూనైతే బాగానే కనిపించింది గాని, బడుగులకు రాజ్యాధికారం లేదా రాజకీయాధికారమన్నది ఒక ప్రహసనప్రాయపు గతించిన కలగా, నినాదంగా మిగిలిపోయింది. అప్పటికీ నినాదాలు వినరావటం ఆగలేదు. కానీ, అవి రెండు విధాలుగా కనిపించసాగాయి. ఒకటి, ఆ నినాదాలతో తమ తమ బడుగు వర్గాలకు భ్రమలు కల్పించి, కొన్ని కొసరు లాభాలేవో చేసి, ఓటు బ్యాంకులుగా మార్చుకొని, తమ కోసం ఉపయోగించుకోవటంతో పాటు ఇతర పార్టీలతో బేరసారాల కోసం పాచికలుగా విసరటానికి. రెండు, రాజకీయాలకు బయట కొందరు నిజంగానే తపన చెందుతున్నా, పైన అనుకున్న విధంగా స్పష్టతలు లేక, కార్యాచరణకు కావలసిన వనరులు, వ్యవస్థలు లేక, ఐక్యతలు లేక తపన పడుతూనే మిగిలిపోవటం. ఫలితంగా ఈ రెండు విధాలైన వారు కూడా అంతిమ విశ్లేషణలో రాజ్యాధికార, లేదా రాజకీయాధికార నినాదపు కొయ్యగుర్రపు స్వారీ చేస్తుండటం మినహా, నిజమైన అర్థంలో, మౌలికమైన రీతిలో పురోగతి ఏమీ లేదు. నినాదాల సంగతి వదిలివేస్తే, స్వాతంత్ర్యానికి ముందటితో పోల్చినప్పుడు ఈ వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా తగినంత ముందుకు వెళ్లాయి. వారి నినాదాలు, పరిమిత ఆచరణలు పై వర్గాల వారి రాజకీయాలపై, ప్రభుత్వాలపై ఒత్తిడులను సృష్టించి ఎంతో కొంత తెచ్చి పెడుతున్నాయి. తమ నినాదాలు ఆ మేరకు 'అధికారం' సాధిస్తున్నట్టే. తమ జన సంఖ్య అనే కోణం నుంచి చూసినప్పుడు అది అందుకు తగిన 'రాజకీయాధికార'మైనా కాదన్నది నిజమే. కానీ, అంతకుమించి సాధించుకోవటంలో వారికి మరొక రెండు బలహీనతలు కూడా ఉన్నాయి. ఒకటి, ఉన్నత తరగతులకు వలె ఆర్థిక ప్రాబల్యం, సామాజిక ప్రాబల్యం లేకపోవటం. రెండు, బడుగు వర్గాలలోని అర్బన్ వైట్ కాలర్స్‌కు, లేదా భద్రలోక్‌కు తమ సొంత అజెండాలు తప్ప గ్రామాలలో గల అసంఖ్యాకులైన బడుగుల సమస్యలు పట్టకపోవటం.

# ముందుకు సాగని ఆయిల్ పామ్...



**కరీంనగర్,తెలంగాణ దిశ :**రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు అభివృద్ధి కోసం కేటాయించిన ఫ్యాక్టరీ జోన్లలో ఒప్పంద నిబంధనల ప్రకారం పురోగతి సాధించని కంపెనీలపై ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. పురోగతి లేని ఆయిల్ పామ్ కంపెనీల ఫ్యాక్టరీ జోన్లను తగ్గిస్తూ, ఆయా ప్రాంతాలను తెలంగాణ ఆయిల్ ఫెడ్‌కు కేటాయిస్తూ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ ఆయిల్ పామ్ (ఉత్పత్తి, ప్రాసెసింగ్ని యంత్రణ) చట్టం, 1993, నిబంధనలు- 2008 ప్రకారం, ఆయిల్ పామ్ కంపెనీలు రైతు నాట్ల నుంచి 36 నెలల్లోపు ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి, ఫ్యాక్టరీ జోన్ పరిధిలో రైతులకు సేవలు అందించాల్సి ఉంటుంది.అయితే పలు కంపెనీలు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తూ, ప్రాసె సింగ్ యూనిట్ల ఏర్పాటు, నాట్ల విస్తరణ, నర్సరీ అభివృద్ధి వంటి అంశాల్లో నిర్లక్ష్యం ప్రదర్శించింది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పలుమార్లు సమీక్షలు నిర్వహించినప్పటికీ ఎటువంటి పురోగతి లేకపోవడం తో ప్రభుత్వం చర్యలు తీసుకుంది. లోహియా ఎడిబుల్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కరీంనగర్ జిల్లాలో కేటాయించిన 44,527 ఎకరాల కు 6,721 ఎకరాల్లో మాత్రమే ఆయిల్‌పామ్ సాగులోనికి తెచ్చింది. కరీంనగర్ జిల్లాకు సంబంధించిన ఫ్యాక్టరీ జోన్‌ను రద్దు చేసి తెలంగాణ ఆయిల్ ఫెడ్‌కు కేటాయించారు.మ్యాట్రిక్స్ పామ్ ఆయిల్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా లో కేటాయించిన 30,552 ఎకరాలకుగాను, కేవలం 1,606 ఎకరాలు, అదేవిధంగా కేఎన్ బయోసైన్సెస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌కు హనుమకొండలోని 9 మండలాలు, వరంగల్ జిల్లాలలోని 2 మండలాలు కలిపి 14,000 ఎకరాలు లక్ష్యం ఇవ్వగా, కేవలం 2,136 ఎకరాలనే సాగులోనికి తెచ్చారు. ఆ జిల్లాల్లో ఫ్యాక్టరీ జోన్లను పూర్తిగా రద్దు చేస్తూ, వాటిని ఆయిల్ ఫెడ్‌కు కేటాయించారు. ప్రభుత్వం పంటల మార్పిడి అవసరాన్ని తెలియజేసేలా, వంటనూనెల దిగుమతులపై ఆధారాన్ని తగ్గించాలన్న లక్ష్యంతో ఆయిల్ పామ్ సాగును ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్, ఆయిల్ పామ్ కింద రాష్ట్రంలో ఈ కార్యక్రమా న్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నామని వ్యవసాయశాఖ సెక్రటరీ తెలిపారు.

# ఏసీల్లేకుండా ఫ్యూచర్ సిటీ

**హైదరాబాద్,తెలంగాణ దిశ :**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. దేశానికే ఆదర్శంగా నిర్మించాలని సంకల్పించింది.తెలంగాణ విజన్ 2047లో భాగంగా దీనిని నిర్మిస్తోం ది. ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయి. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డి ఈ ఫ్యూచర్ సిటీలోనే ఎకనామిక్ సమ్మిట్ నిర్వహించారు. భారీగా పెట్టుబడులు రాబట్టారు. ఈ నేపథ్యంలో సీఎం మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏసీలు లేకుండా సిటీ నిర్మిచాలని భావిస్తున్నారు. ఏసీలకు ప్రత్యామ్నాయంగా డిస్ట్రిక్ట్ కూలింగ్ సిస్టమ్ (డీసీఎస్) ప్రవేశపె డుతోంది.ఫ్యూచర్ సిటీని తెలంగాణ ప్రభుత్వం 30 వేల ఎకరాల్లో నిర్మించనుంది. రంగారెడ్డి జిల్లా మీరాఖాన్‌పేటలో ఈమేరకు పనులు జరుగుతున్నాయి. ఇందులో సెంట్రల్ బిజినెస్ డిస్ట్రిక్ట్ (సీబీడీ)లో ఏఐ సిటీ (300ఎకరాలు), హెల్త్‌సిటీ (200 ఎకరాలు), ఎడ్యుకేషన్ హబ్ (500ఎకరాలు),లైఫ్ సైన్సెస్ పార్క్ (3వేలఎకరాలు) ఏర్పాటు. గుజ రాత్ గిఫ్ట్ సిటీ, పోచంపల్లి ఇన్ఫోసిస్, ఐటీ కారిడార్ గేట్‌వేల్లో ఇప్పటికే డీసీఎస్ విజయవంతమైంది.ఏసీల ఏర్పాటుతో వాయు కాలుష్యం పెరుగుతుంది. ఇప్పటికే ప్లాస్టిక్ రహిత నగరంగా హైదరాబా ద్‌ను మార్చుడంపై ప్రభుత్వం దృష్టిపెట్టింది. ఈ క్రమంలో ఫ్యూచర్ సిటీలోనూ కాలుష్యం లేకుండా నిర్మించడంలో భాగంగా ఏసీలు లేకుండా చేయాలని నిర్ణయించింది. ఏసీలు వేడిని పెంచుతాయి. డీసీఎస్ ఒక సెంట్రల్ పాయింట్‌లో నీటిని చల్లబరిచి పైపుల ద్వారా భవనాలకు సరఫరా చేస్తుంది. గదులలోని ఎయిర్ హ్యాండ్లింగ్ యూనిట్లు ఈ చల్లని నీటితో ఉష్ణోగ్రత తగ్గిస్తాయి. వేడెక్కిన నీరు తిరిగి ప్లాంట్‌కు వెళ్తుంది. మళ్లీ చల్లబడి పైపల ద్వారా తిరిగి వస్తుంది. డీసీఎస్‌తో 30 శాతం విద్యుత్ ఆదా అవుతుంది. పర్యావరణం దెబ్బతినకుండా ఉంటుంది. కార్బన్ ఉద్గారాలు 25-40% వరకు తగ్గుతాయి. ఫ్యూచర్‌సిటీలో మాల్స్, టౌన్‌షిప్‌లకు ఇది అనువైన మోడల్. దీర్ఘకాలంలో నిర్మాణ ఖర్చు తక్కువ, ఆస్తి విలువలు పెరుగు తాయి. తెలంగాణలో మొదటిసారి డీసీఎస్ ఫ్యూచర్ సిటీలో అమలవు తోంది.

## యాప్ ఆధారిత డిపాజిట్లతో 850 కోట్ల మోసం- ఫాల్కన్ ఎండీ అమర్‌దీప్ అరెస్ట్

**హైదరాబాద్,తెలంగాణ దిశ :** ఫాల్కన్ ఎండీ అమర్‌దీప్‌ను తెలంగాణ సీఐడీ పోలీసులు అరెస్ట్ చేశారు. ముంబయిలో ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటికే అమర్‌దీప్‌పై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ నుంచి ఆయన ముంబయికి చేరుకోవడంతో ఇమిగ్రేషన్ అధికారులు అదుపులోకి తీసుకొని తెలం గాణ పోలీసులకు సమాచారం ఇచ్చారు.డిజిటల్ డిపాజిట్లపేరిట అమర్‌దీప్ రూ.850 కోట్లు వసూలు చేసినట్లు అధికారులు గుర్తించారు. యాప్ ఆధారిత డిపాజిట్లతో ఫాల్కన్ సంస్థ భారీ కుంభకోణానికి తెరతీసింది. షేర్ మార్కెట్ పెట్టుబడుల పేరుతో ప్రజలను అమర్ మభ్యపెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. స్కామ్ వెలుగులోకి రాగానే అమర్‌దీప్ దంపతులు దుబాయ్‌కి పారిపోయారు. ఈ కేసులో ఇప్పటికే సీఈవో, అమర్‌దీప్ సోదరుడిని అధికారులు అరెస్ట్ చేశారు. ఫాల్కన్ ఇన్‌వాయిస్ డిస్కౌంటింగ్ పేరిట భారీ పెట్టుబడి మోసానికి పాల్పడినట్లు సీఐడీ పోలీసులు తెలిపారు. నకిలీ వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా మోసాలు చేశారని.. ప్రముఖ ఎంఎన్‌సీల పేర్లతో ఫేక్ ఇన్‌వాయిస్ ఒప్పందాలు చేసుకున్నట్లు గుర్తించామన్నారు. దాదాపు 7,056 మంది డిపాజిటర్లు.. అందులో 4,065 మంది బాధితులు ఉన్నారని తెలిపారు. తక్కువ కాలంలో ఎక్కువ పెట్టుబడి వచ్చేలా బాధితులను ఆకర్షించారన్నారు. ఇప్పటి వరకు 11 మంది నిందితులను అరెస్ట్ చేశామని.. వీరిలో డైరెక్టర్లు, ఎగ్జిక్యూటివ్‌లు, చార్టర్డ్ అకౌంటెంట్‌లు ఉన్నారని తెలిపారు. 12 ప్లాట్లు, 4 లగ్జరీ కార్లు, నగదు, బంగారం, షేర్లను సీజ్ చేసినట్లు వివరించారు.

# కమలం గూటికి ఆ ముగ్గురు..!




**శ్రీకాకుళం,తెలంగాణ దిశ :** శ్రీకాకుళం జిల్లా రాజకీయాలు ఎవరికీ అంతు పట్టవు. అధికార ప్రతిపక్ష పార్టీల్లో విభేదాలు ఉన్నాయి. అధికార పార్టీలో కోల్డ్ వార్ సాగుతుండగా.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో మాత్రం ప్రత్యక్షంగానే విభేదాలు ఉన్నాయి. మొన్నటి ఎన్నికల్లో ఓటమితో ఇప్పుడు బయట పడుతున్నాయి. ఆమదాలవలస లో మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం ఇన్చార్జి బాధ్యతలనుంచి తప్పించారు. ఆయన స్థానంలో ద్వితీయ శ్రేణి నాయకుడు చింతాడ రవికుమార్ కు బాధ్యతలు కట్టబెట్టారు. కుటుంబ వ్యక్తిగత వివాదాల నేపథ్యంలో దువ్వాడ శ్రీనివాసును పార్టీ నుంచి సస్పెన్షన్ చేశారు. ఇచ్ఛాపురం నియోజకవర్గ ఇన్చార్జ్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయలక్ష్మిని త్వరలో తప్పిస్తారని ప్రచారం నడుస్తోంది. అయితే వైసీపీ నుంచి నిరాదరణకు గురైన నేతలు ఇప్పుడు వేరే పార్టీలో చేరలేకపోతున్నారు. ఎందుకంటే కూటమి పార్టీల నుంచి వారికి ఆహ్వానం లేదువచ్చే ఎన్నికల్లో తమ్మినేని సీతారాంకు టికెట్ దక్కదన్న సంకేతాలు వస్తున్నాయి. దీంతో ఆయన పునరాలోచనలో పడ్డారు. తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘకాలం పనిచేశారు సీతారాం. కానీ ప్రజారాజ్యం పార్టీలో చేరి తర్వాత టిడిపిలోకి వచ్చారు. తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. గత మూడుసార్లు పోటీ చేసి ఒకసారి మాత్రమే గెలిచారు. అందుకే జగన్మోహన్ రెడ్డి పెద్దగా పట్టించుకోవడం లేదన్న టాక్ ఉంది. అయితే ఆయన టిడిపిలోకి వచ్చే ఛాన్స్ లేదు. జనసేన లోకి వెళ్లే ప్రయత్నం చేసిన వర్కౌట్ కాలేదు. అయితే ఇప్పుడు బిజెపిలోకి వెళ్తారన్న ప్రచారం పతాక స్థాయిలో ఉంది.జగన్మోహన్ రెడ్డి చాలామందికి అవకాశాలు ఇచ్చారు. అలా అవకాశాలు కల్పించిన నేతల్లో దువ్వాడ శ్రీనివాసు ఒకరు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగిన దువ్వాడ శ్రీనివాస్ జగన్మోహన్ రెడ్డి పార్టీ పెట్టిన వెంటనే ఆయన వెంట అడుగులు వేశారు. అందుకే దువ్వాడ శ్రీనివాస్ కు ఒకసారి ఎంపీగా, రెండుసార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించారు జగన్మోహన్ రెడ్డి. మూడుసార్లు ఆయన ఓడిపోయారు. అయితే ఎమ్మెల్సీ ని చేసి చట్టసభలకు పంపించారు జగన్. అయితే ఇప్పుడు వ్యక్తిగత కుటుంబ వివాదాలతో పార్టీ వేటు వేసింది. తిరిగి ఆయన చేరిక కష్టమేనని తేలిపోయింది. దీంతో ఆయన సైతం బిజెపిలో చేరుతారని ప్రచారం నడుస్తోంది. ఎందుకంటే టిడిపి తో పాటు జనసేనలో ఆయనకు అవకాశం లేనట్టే.ఇచ్ఛాపురం నియోజకవర్గ వైసిపి ఇన్చార్జిగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయలక్ష్మి ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఆమె వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో ఆమె భర్త పిరియా సాయిరాజ్ పోటీ చేసి ఓటమి చవిచూశారు. అయితే మరోసారి ఆమెకు చాన్స్ లేదని తెలుస్తోంది. త్వరలో ఇచ్ఛాపురం నియోజకవర్గానికి కొత్త సమన్వయకర్త వస్తారని ప్రచారం జరుగుతోంది. అదే జరిగితే పిరియా విజయలక్ష్మి సైతం బిజెపిలో చేరడం ఖాయమని తెలుస్తోంది. అయితే ఈ ముగ్గురు ఒకే సామాజిక వర్గానికి చెందినవారు కావడం గమనార్హం.

# రూపాయిలో పావలా ఆంధ్రకే!

**విజయవాడ,తెలంగాణ దిశ :** ఏపీ ప్రభుత్వం పనితీరు ప్రస్తావన జాతీయస్థాయిలో మరోసారి చర్చకు వచ్చింది. పెట్టుబడులను ఆకర్షించడంలో ముందు వరుసలో నిలిచిన ఏపీ జాతీయస్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. ప్రపంచంలోనే ప్రముఖ మేగజైన్ ఫోర్బ్స్ తన బిజినెస్ ఎడిషన్ లో దీనిని ప్రచురించింది. 2025- 26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏపీ పెట్టుబడులను ఆకర్షించింది. 2025 ఏప్రిల్ డిసెంబర్ వరకు భారతదేశ వ్యాప్తంగా వచ్చిన పెట్టుబడుల్లో పావలా శాతం ఏపీనే రాబట్టుకుందంటే ఏ స్థాయిలో వృద్ధి సాధించిందో అర్థం చేసుకోవచ్చు. ఈ మేరకు ఫోర్బ్స్ బిజినెస్ మ్యాగజైన్ ప్రత్యేక కథనం ప్రచురించడం విశేషం. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకనామిక్ డేటా ఆధారంగా ఈ కథనం ఉంది.వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక పెట్టుబడులకు అనువైన ప్రాంతం కాదు. ముఖ్యంగా తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ వంటి రాష్ట్రాలు పరిశ్రమలు పెట్టేందుకు అనుకూలమైనవిగా భావిస్తారు పారిశ్రామికవేత్తలు. ఆపై పెద్ద రాష్ట్రం గా ఉత్తరప్రదేశ్ ఉంది. కానీ ఏపీ ప్రభుత్వం రాయితీలు కల్పించడం,

పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు ఇవ్వడంతో ఇక్కడ పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ నిరంతరం పెట్టుబడుల కోసం అన్వేషిస్తున్నారు.. విదేశాలకు వెళ్లి పారిశ్రామికవేత్తలను కలిశారు. దావోస్ ప్రపంచ పెట్టుబడుల సదస్సుకు హాజరయ్యారు. విశాఖలో ప్రభుత్వమే నేరుగా పెట్టుబడుల సదస్సు నిర్వహించింది. ఇవన్నీ సత్ఫలితా లు ఇవ్వడంతోనే ఏపీ ఈ ఘనత సాధించింది.గత ఏడాది ఏప్రిల్ నుంచి దేశవ్యాప్తంగా రూ. 26.6 లక్షల కోట్ల పెట్టుబడులకు ప్రతిపాదనలు జరిగాయి. ఇందులో 25.3% వాటాను ఏపీ దక్కించుకుంది.

తరువాత స్థానంలో ఒడిస్సా 13.1% పెట్టుబడులను ఆకర్షించగలిగింది. దేశానికి ఆర్థిక రాజధానిగా ఉన్న ముంబై మహారాష్ట్ర 12.8% పెట్టుబడులను దక్కించుకుంది. దేశం మొత్తానికి వచ్చిన పెట్టుబడుల్లో సగానికి పైగా అంటే 51.2% వాటాలను ఈ మూడు రాష్ట్రాలే ఆకర్షించాయి. అందులో 25% వాటా ఏపీకే రావడం గమనార్హం.

దీనిపై ఏపీ సీఎం చంద్రబాబుస్పందించారు. పెట్టుబడుల విషయంలో ఏపీ అగ్రస్థానంలో నిలవడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ సైతం హర్షం వ్యక్తం చేశారు.

ఆ ఇద్దరు ప్రయత్నాలతోనే ఏపీ ఈ ఘనత సాధించిందని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు. వైసిపి హయాంలో పరిశ్రమలు రాలేదన్న విమర్శ ఉంది. ఉన్న పరిశ్రమలను వెళ్లగొట్టారు అన్న ఆరోపణలు ఉన్నాయి. ఇటువంటి తరుణంలో కూటమి చేసిన ప్రయత్నాలు సత్ఫలితాలు ఇచ్చినట్లు కనిపిస్తున్నాయి. మొత్తానికి రాజకీయంగా కూడా కూటమి ప్రభుత్వానికి ఇది గొప్ప అంశంగానే చెప్పవచ్చు.

# ఏఐతో పెద్ద ఎత్తున దర్శనాలు




**తిరుమల,తెలంగాణ దిశ :** తిరుమలలో శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలు కొనసాగు తున్నాయి.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, టీటీడీ అధికారులు అన్ని రకాల దర్శనాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. సర్వదర్శనంతో పాటు, రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి, వీఐపీలకు బ్రేక్ దర్శనాలు కల్పిస్తున్నారు. శనివారం ఒక్కరోజే వైకుంఠ ద్వారం ద్వారా 88,662 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోవడం విశేషం. హుండీ ద్వారా భారీగా ఆదాయం వచ్చిందని, రూ.5.05 కోట్లు సమకూరిందని అధికారులు తెలిపారు. అలాగే, 24,417 మంది భక్తులు తమ మొక్కులను తీర్చుకుంటూ తలనీలాలు సమర్పించారు. ఆదివారం సాయంత్రం నాటికి కూడా 50 వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు.భక్తుల సౌకర్యార్థం, టీటీడీ అధికారులు రద్దీని అంచనా వేస్తూ, అందుకు తగ్గట్టుగా చర్యలు తీసుకుంటున్నారు. సర్వదర్శనం చేసుకునే భక్తులకు కూడా త్వరగా దర్శనం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రత్యేక ప్రవేశ దర్శనం, శ్రీవాణి, వీఐపీ దర్శనాలకు పరిమిత సంఖ్యలో భక్తులకు అవకాశం కల్పిస్తున్నారు. సాంకేతికతను ఉపయోగించడం ద్వారా, సర్వదర్శనం చేసుకునే భక్తులకుకూడా దర్శన సమయాన్ని తగ్గించగలిగారు. క్యూలైన్‌లో ప్రవేశి ంచిన 12 గంటల్లోపే దర్శనం కల్పించడం అనేది భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా మారింది. ఈ నెల వరకు ఇదే పద్ధతిలో భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించడానికి అధికారులు సమష్టిగా కృషి చేస్తున్నారని అడిషనల్ ఈవో వెంకయ్యచౌదరి తెలిపారు.తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం సాయంత్రం ప్రణయ కలహోత్సవం వేడుకగా జరిగింది. ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశికి సరిగ్గా ఆరో రోజు, అధ్యయనోత్సవంలో 17వ రోజు తిరుమలలో ప్రణయ కలహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఇందులో భాగంగా సాయంత్రం 4 గంటలకు శ్రీ మలయప్పస్వామి వారు పల్లకి ఎక్కి మహాప్రదక్షిణ మార్గంలో స్వామి పుష్కరిణి వద్దకు వచ్చారు. ఇంతలో అమ్మవార్లు చెరొక పల్లకిపై అప్రదక్షిణంగా స్వామివారికి ఎదురుగా వచ్చి నిలుచున్నారు. పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరఫున జియ్యంగార్లు పూలచెండ్లను స్వామివారిపై మూడుసార్లు విసిరి వేసారు. స్వామివారు బెదిరినట్లుగా నటించి తానేమి తప్పు చేయలేదని అమ్మవార్లను ప్రాధేయపడతారు. అనంతరం అమ్మవార్లు శాంతించి స్వామివారికి ఇరువైపులా చేరి కర్పూరహారతులు అందుకుని ఆలయానికి చేరుకున్నారు. ఆ తరువాత ఆస్థానం నిర్వహించారు. ఈ ఉత్సవంలో శ్రీ నమ్మాళ్వార్ రచించిన ఆళ్వార్ దివ్య ప్రబంధంలోని పాసురాలను నిందాస్తుతి శైలిలో అర్చకులు పారాయణం చేయడం ప్రత్యేకత. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.ప్రణయ కలహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తెలిపారు. మరోవైపు ఆరో రోజు వైకుంఠ ద్వార దర్శనాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయని చెప్పారు. 'ముఖ్యంగా ఐదోరోజు శనివారం అత్యధికంగా దాదాపు 89 వేల మందికి దర్శనం కల్పించాము. ఇందులో సర్వ దర్శనానికి విచ్చేసిన సామాన్య భక్తులకు ఏఐ టెక్నాలజీ సాయంతో క్యూలైన్లలోకి ప్రవేశించిన 12 గంటల్లోపే దర్శనం చేయించాము. అన్ని విభాగాలు సమన్వయ ంతో పని చేస్తూ ఎప్పటికప్పుడు క్యూలైన్ల నిర్వహణను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. జనవరి 8వ తేది వరకు ఇదేవిధంగా భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు అధికారులందరూ సమిష్టి కృషి చేస్తున్నాము' అని తెలిపారు.

# ఆ నియోజకవర్గాల్లో వైఎస్ జగన్ ఫోకస్



**విజయవాడ,తెలంగాణ దిశ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ త్వరలో కొన్ని జిల్లాల్లో పర్యటించాలని నిర్ణయించారని తెలిసింది. ముఖ్యంగా 2024 ఎన్నికల్లో పార్టీ ఓటమి పాలయిన తర్వాత వైసీపీని వీడి వెళ్లిన నియోజకవర్గాల్లో ఆయన పర్యటించే అవకాశాలున్నాయి. ఇందుకోసం తేదీలు ఖరారు చేయాలని పార్టీ సీనియర్ నేతలను జగన్ ఆదేశించిన ట్లు తెలిసింది. ముఖ్యంగా 2024 లో ఓటమి తర్వాత కీలక నేతలు పార్టీని వీడారు. అందుకోసం తొలుత ఆ నియోజకవర్గాల్లో పర్యటిం చేందుకు ప్రణాళికలను సిద్ధం చేసుకున్నారని తెలిసింది. ముందుగా ఎక్కడి నుంచి జగన్ తన నియోజకవర్గాల పర్యటన ప్రారంభిస్తారన్నది త్వరలోనే పార్టీ నేతలు అధికారికంగా ప్రకటించే అవకాశముందని సమాచారం.తొలిదశలో పార్టీ మారిన నియోజకవర్గాలతో పాటు రెండో విడతలో అక్రమంగా కేసులు బనాయించి జైలు శిక్ష అనుభవించి వచ్చిన వైసీపీ నేతల నియోజకవర్గాలకు జగన్ వెళ్లే అవకాశాలున్నాయని చెబుతున్నారు. ఇందుకోసం తేదీలను ఖరారు చేయాలని కోరినట్లు తెలిసింది. ముందుగా జగ్గయ్య పేట నుంచి జగన్ పర్యటన ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలిసింది. జగ్గయ్య పేట నియోజకవర్గం నుంచి సామినేని ఉదయ భాను పార్టీ మారిన నేపథ్యంలో అక్కడి నుంచి ఆయన తన పర్యటన ప్రారంభిస్తారంటున్నారు. తర్వాత పొన్నూరు నియోజకవర్గానికి,ఆతర్వాత ఒంగోలు నియోజకవర్గాన్ని పర్యటించాల ని నిర్ణయించినట్లు సమాచారం. అలాగే ఏలూరు, భీమవరం నియోజకవర్గాల్లో కూడా జగన్ పర్యటించే ఛాన్స్ ఉంది.తర్వాత అక్రమ ంగా కేసులు ఎదుర్కొన్న నేతలకు చెందిన నియోజకవర్గాల్లో జగన్ రెండో విడత పర్యటించాలని ప్లాన్ చేస్తున్నారు. ఇందులో భాగంగా మైలవరం నియోజకవర్గంలో పర్యటిస్తారంటున్నారు. అలాగే గన్నవ రం నియోజకవర్గంలోనూ సభ పెట్టాలని యోచిస్తున్నారు. దీంతో పాటు సర్వే పల్లి నియోజకవర్గానికి ఆయన వెళతారని తెలిసింది. అలాగే చంద్రగిరి నియోజకవర్గంలోనూ జగన్ పర్యటన ఉంటుందని అంటున్నారు. చివరిగా మాచర్ల నియోజకవర్గంలో పర్యటించనున్నార ని తెలిసింది. జోగి రమేష్, వల్లభనేని వంశీ, కాకాణి గోవర్ధన్ రెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వివిధ కేసుల్లో అక్రమంగా అరెస్టయిన నేపథ్యంలో ఈ నియోజకవర్గాల్లో పర్యటించాలని డిసైడ్ చేసినట్లు పార్టీ వర్గాల ద్వారా సమాచారం అందింది.

# ఫిబ్రవరి తర్వాత మూసీ పనులు



**కరీంనగర్,తెలంగాణ దిశ:** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న మూసీ నది పునరుజ్జీవం తొలి దశ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. వచ్చే ఏడాది ఉగాది నుంచి పనులను స్టార్ట్ చేయాలనే ఆలోచనలో ప్రభుత్వ ఉన్నట్టు వర్గాలు వెల్లడిస్తున్నాయి. తెలుగు సంవత్సరాది రోజున పనులకు శంకుస్థాపనచేసి, మొదటి దశను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు అవసరమైన భూ సేకరణ, నిధుల సమీకరణ ప్రక్రియలు ఒకేసారి ముందుకు సాగుతున్నాయి. మూసీ పునరుజ్జీవా నికి అవసరమైన కీలక నిధుల అంశంలో కూడా స్పష్టత వస్తోంది. ఈ ప్రాజెక్టుకు రుణం అందించేందుకు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాం కు (ఏడీబీ) అంగీకారం తెలిపినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. మిగతా ప్రక్రియలు పూర్తయిన వెంటనే పనులు ప్రారంభించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు అధిరారు లు. మూసీ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించిన ట్లు అధికారులు చెబుతున్నా రు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అంతర్జాతీయంగా అమలులో ఉన్న నమూనాలను అధ్యయనం చేయడానికి రాష్ట్ర అధికారులను కొరియా, జపాన్ వంటి దేశాలకు పంపారు. భవిష్యత్ ప్రణాళికల్లో భాగంగా మూసీ పునరుజ్జీవాన్ని రాష్ట్ర అభివృద్ధి దృష్టికోణంలో కీలకం గా పరిగణిస్తున్నారు.హె చ్ఎండీఏ పరిధిలో మొత్తం 55 కిలో మీటర్ల మేర మూసీ అభివృద్ధి చేపట్టాల ని నిర్ణయించగా, తొలి దశలో 9 కిలో మీటర్ల పరిధిలో పనులు చేపట్ట నున్నా రు. దీనికి సంబంధించిన డీపీఆర్ ను ఈ నెలాఖరుకల్లా సిద్ధం చేయాలని లక్ష్య ంగా పెట్టుకున్నా రు. డీపీఆర్ పూర్త య్యా క ఆయా పనులకు అవసరమైన వ్యయ అంచనాలను అధికారులు రూపొందించి ప్రభుత్వానికి పంపనున్నా రు. తొలి దశలో లం గర్‌హౌస్‌లోని బాపూఘాట్ ప్రాంతంలో ప్రత్యేక పనులు చేపట్టనున్నా రు. మహాత్మా గాంధీకి సంబంధించిన భారీ విగ్రహం, ఆయన బోధనలను తెలియజేసే మ్యూజియం, వివిధ మతాల ప్రార్థనా మందిరాలు, మూసీ వెంట రవాణా సౌకర్యాలు కల్పించే రహదారి నిర్మాణం వంటి అంశాలు ఈ దశలో ఉన్నాయి. ఇవన్నీ డీపీఆర్‌లో చేర్చనున్నారుఈ పనుల కోసం రక్షణ శాఖ పరిధిలోని దాదాపు 250 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు కొనసాగుతున్నట్లు సమాచారం. అలాగే కొన్ని ప్రైవేటు భవనాలను స్వాధీనం చేసుకుని, ప్రభావితులకు పునరావాసం కల్పించే అంశా లనూ ప్రణాళికలో భాగం చేస్తున్నారు. ప్రభుత్వ ఆమోదం లభించిన తర్వాత రుణ సేకరణ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించ నున్నారు. తొలి దశ పనులకు సుమారు రూ.4,100 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేస్తున్నారు. ఈ మొత్తాన్ని రుణంగా అందించేందుకు ఏడీబీ సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిన వెంటనే రుణ మంజూరు ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు చెబుతున్నారు.ఫిబ్రవరి చివరి నాటికి రుణ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉండగా, ఆ తర్వాత టెండర్లను పిలిచే యోచనలో ఉన్నారు. అన్ని ప్రక్రియలు అనుకున్నట్లు సాగితే వచ్చేఉగాది నాటికల్లా మూసీ పునరుజ్జీవం తొలి దశ పనులు ప్రారంభమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు.

# దొంగల మర్రివద్ద బస్సులు ఆపాలి



**కొడిమ్యాల,తెలంగాణ దిశ :** జెఎన్‌టియు విద్యార్థులకు బస్సులు దొంగల మర్రి వద్ద ఆపాలని విద్యార్థి సంఘం నాయకులు అక్బర్ కోరారు సుదూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు ఆర్టీసీ బస్సులు దొంగలమర్రి వద్దకు పోవడంతో ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించవలసి వస్తుంద ని అన్నారు. అలాగే హిమాత్రావుపేట్,, శనివారం పేట్, తిమ్మాయపల్లె,తిరుమలాపూర్ తిరుమలపూర్ గ్రామాలకు వచ్చే ప్రయాణికుల కు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని ఆయన అన్నారు. దొంగల మర్రి వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.


# కనిపించని టెన్షన్ లో పయ్యావుల..!



**అనంతపురం,తెలంగాణ దిశ :** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దగా యాక్టివ్ గా లేరు. ఆయనకు ఆర్థిక శాఖ అప్పగించడంతో పెద్దగా బయట కనపించడం లేదు. అలాగే విపక్షాల విమర్శలపై కూడా పయ్యావుల కేశవ్ పెద్దగా స్పందించడం లేదు. తన పని తాను చేసుకుపోతున్నారు. ప్రతి నెల మొదటి తారీఖు వచ్చే సరికి రుణాలు తీసుకు వచ్చే బాధ్యతతో పాటు అనేక రకాలమైన వత్తిళ్లతో ఆయన కొంత పాలనాపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. అందుకే పయ్యావుల కేశవ్ పెద్దగా గతంలో మాదిరిగా యాక్టివ్ గా లేరని అంటున్నారు. పయ్యావుల తాను చూసే శాఖకు తాను తగిన న్యాయం చేయలేక పోతున్నానన్న ఆవేదనను కూడా సన్నిహితుల వద్ద వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.కేశవ్ తెలుగుదేశం పార్టీలో ఓ సీనియర్ లీడర్. దశాబ్దాలుగా ఉమ్మడి రాష్ట్రంలోను పార్టీలో కీలక నేతగా ఎదిగారు. అయితే పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఓడిపోతుంటే పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆయన విజయాలు సాధిస్తూ వస్తున్నారు. పయ్యావుల పార్టీ ప్రతిపక్షంలో ఉన్న 2004, 2009 ఎన్నికల్లో మాత్రం విజయం సాధించారు ఆయన 1999, 2014లో తెలుగు దేశంపార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ఓడిపోయారు. 2014లో ఓడిపోయినా ఆయన ఎమ్మెల్సీ అయ్యారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో లేనప్పుడు పయ్యావుల కేశవ్ గొంతు బలంగా వినిపిం చేది. ఆయన పీఏసీ ఛైర్మన్ గా ఉండి కూడా 2019 లో తన గళాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినిపించడంలో ఎక్కడా తగ్గలేదు. 2024 లో ఆయన గెలిచి.. పార్టీ గెలవడంతో చంద్రబాబు నాయు డు కీలకమైన ఆర్థిక శాఖను పయ్యావుల కేశవ్ కు అప్పగించారు. పయ్యావుల కేశవ్‌కు పద్దుల టెన్షన్ ఎక్కువగా ఉంది. ఈసారి చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి సమానంగా తీసుకెళుతున్నారు. దీంతో రెండింటికీ నిధుల సర్దుబాటుకే సమయం సరి పోతుంది. ఎక్కువ సార్లు పయ్యావుల కేశవ్ ఢిల్లీలో పర్యటిస్తు న్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులతో పాటు రుణా లకు సంబంధించిన అనుమతులు కూడా పొందాల్సి ఉంటుంది. ఒకవైపు చంద్రబాబు, లోకేశ్ లు ఢిల్లీ వెళ్లి నిధుల కోసం తిరుగు తున్నా, పయ్యావుల కేశవ్ పై ఆర్థిక మంత్రిగా బాధ్యత ఉండటంతో ఆయన ఎక్కువ టెన్షన్ పడుతున్నట్లు తెలిసింది. పయ్యావుల అధికారంలో ఉన్నప్పుడు కంటే ప్రతిపక్షంలో ఉన్నప్పుడే యాక్టివ్ గా ఉన్నారన్నది పార్టీ నేతలు సయితం అంగీకరిస్తున్న విషయం. పయ్యావుల పద్దుల టెన్షన్ ఈ టెర్మ్ అంతా కొనసాగే అవకాశముంది. అందుకే చంద్రబాబు కూడా పయ్యావుల విష యంలో చూసీచూడనట్లు వదిలేస్తున్నారని వినికిడి.

# ఢిల్లీ గాలిలో యాంటీ బయాటిక్..

## రెసిస్టెంట్ బ్యాక్టీరియా జనానికి శ్వాస సమస్యలు



న్యూఢిల్లీ: దేశ రాజధాని నగరం ఢిల్లీలో శీతాకాలంలో గాలి కాలుష్యం వేధిస్తున్నది. దీంతోపాటు సూక్ష్మజీవ నాశక ఔషధాలకు లొంగకుండా, మనుగడ సాగించే సత్తాగల (యాంటీబయాటిక్-రెసిస్టెంట్) బ్యాక్టీరి యా చెప్పుకోదగ్గ స్థాయిలో పెరిగింది. ముఖ్యంగా స్టఫిలోకోక్సి అనే బ్యాక్టీరియా వృద్ధి చెందింది. జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం పరిశోధకులు ఈ నగరంలోని వివిధ ప్రాంతాలు, మురికివాడల్లో అధ్యయనం చేసి, ఈ వివరాలను వెల్లడించారు. ఇంటి లోపల, వెలుపల గాలిలో ఉన్న బ్యాక్టీరియాను వీరు పరీక్షించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) సిఫారసు చేసిన పరిమితుల కన్నా ఎక్కువగా ఈ బ్యాక్టీరియా కనిపించింది. శీతాకాలంలో ఇది అత్యధికం గా ఉంది. ఒక ఔషధాన్ని నిరోధించి, తట్టుకుని నిలిచే సామర్థ్యం 73 శాతం స్టఫిలోకోక్సిలో కనిపించింది. ఒకటి కన్నా ఎక్కువ ఔషధాల ను నిరోధించి, మనుగడ సాగించే సామర్థ్యం 36 శాతం స్టఫిలోకోక్సి బ్యాక్టీరియాలో కనిపించింది. గాలిలోని పర్టిక్యులేట్ మ్యాటర్ ఈ బ్యాక్టీరియాకు వాహకంగా పని చేస్తున్నదని, తద్వారా శ్వాస సంబంధిత ఇన్ఫెక్షన్ల ముప్పు పెరుగుతున్నదని ఈ అధ్యయనం తెలిపింది.

# మెదడులో రక్త ప్రసరణను గుర్తించే టెంపుల్!

## జొమాటో సీఈవో కణతపై ఉన్న చిన్న పరికరంపై సర్వత్రా చర్చ

## పరిశోధన కోసం రూ.225 కోట్లు కేటాయించిన దీపిందర్ గోయల్




న్యూఢిల్లీ: జొమాటో/ఎటర్నల్ వ్యవస్థాపకుడు, సీఈవో దీపిందర్ గోయల్ ఓపాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతున్నపుడు, ప్రేక్షకుల దృష్టి ఆయన కణతపై ఉన్న చిన్న పరికరం మీద పడింది. చాలా మంది దానిని గుర్తించడానికి జూమ్‌చేసి చూశారు. అది మెటాలిక్ రంగులో క్లిప్వ ంటి పరికరం అని తెలిసింది. దానిని టెంపుల్ అంటారు. మెదడులో రక్త ప్రవాహాన్ని ఇది వర్తమానంలో ఎప్పటికప్పుడు పరిశీ లిస్తుం ది.మెదడులో నిరంతరం రక్తం ఎలాప్రవహిస్తుందో గమనిస్తు ంది. మెదడుకురక్తం ప్రవహించే తీరును బట్టి నరాల ఆరోగ్యం, వృద్ధాప్య ంగురించి తెలుసుకోవచ్చు. ఈ డాటానువిశ్లేషించి, వయ సు పెరిగే కొద్దీ తలలో ఏం జరుగుతుందో పరిశోధకులు అర్థం చేసుకోగలుగు తారు.గోయల్ ఈ డివైస్‌ను సుమారు ఓసంవత్సరం నుంచి పరీక్ష స్తున్నారు. ఆయన,తన బృందంతో కలిసి గురుత్వాకర్ష ణశక్తివల్లవ యసు పెరుగడంపై అధ్యయనం చేస్తున్నారు.రక్త ప్రస రణ, వయసు పెరుగుతుండటంపై గురుత్వాకర్షణ శక్తి ప్రభావం గురించి పరిశీలిస్తున్నారు. గోయల్ వ్యక్తిగత ఆసక్తితో ఈ ప్రాజెక్ట్ కోసం రూ.225 కోట్ల తన సొంత సొమ్మును పెట్టుబడి పెట్టారు.

# పాన్ ఇండియా మూవీకి అక్కినేని హీరో?



యంగ్ హీరో అక్కినేని అఖిల్ గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం 'లెనిన్' మూవీతో బిజీగా ఉన్నాడు. మురళీ కిషోర్ అబ్బూరు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇక అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్ పై పక్కా కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. ఈ క్రమంలో అతని నెక్స్ట్ ప్రాజెక్ట్ గురించి ఓ న్యూస్ నెట్టింట వైరల్ అవుతోంది. 'లెనిన్' తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వ బృందంలోని సహాయక దర్శకుడితో కొత్త చిత్రానికి అఖిల్ ఒప్పందం కుదుర్చుకుంటున్నారు. 'కెజిఎఫ్', 'సలార్'తో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు ప్రశాంత్ నీల్ బృందంలో, ప్రముఖ సహాయ దర్శకుడు తెరకెక్కించబోయే చిత్రంలో అక్కినేని అఖిల్ హీరోగా నటించనున్నారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన చర్చలు అంతిమ దశలో ఉన్నట్టు తెలుస్తోంది. 'లెనిన్' సినిమా తర్వాత అఖిల్ కెరీర్‌లో భారీ విజయం సాధించాలనే లక్ష్యంతో ఈ చిత్రాన్ని ఎంచుకుంటున్నారు. అయితే ఈ మూవీ పాన్ ఇండియా లెవెల్‌లో తెరకెక్కనున్నదట. ప్రశాంత్ నీల్ శైలి ప్రభావం ఈ చిత్రంలోనూ కనిపిస్తుందని, ఈ చిత్రం మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కే అవకాశం ఉందని సమాచారం. ఇక త్వరలోనే దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ న్యూస్ నెట్టింట వైరల్‌గా మారింది.

## చర్చనీయాంశంగా మారిన కామెంట్స్...!




బోల్డ్ పాత్రలతో ఫుల్ పాపులారిటీ సంపాదించుకున్న శోభిత ధూళిపాళ అక్కినేని నాగచైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకుంది. ఇక వివాహం తర్వాత నుంచి శోభిత పూర్తిగా ఇండస్ట్రీకి దూరం అయింది. త్వరలోనే మళ్లీ సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయనున్నట్లు గత కొద్ది రోజులుగా వార్తలు వైరల్ అవుతున్నాయి. కానీ దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన మాత్రం రాలేదు. ఈనేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శోభిత ధూళిపాళ షాకింగ్ కామెంట్స్ చేసి నాగచైతన్యకు షాకిచ్చింది. తనకు నచ్చిన హీరో ప్రభాస్ అని చెప్పడం గమనార్హం. "ప్రభాస్ నా అభిమాన హీరో మాత్రమే కాదు.. నా మనసుకు ఎంతో దగ్గరైన నటుడు. ముఖ్యంగా 'ఛత్రపతి' సినిమా అంటే నాకు అపారమైన ఇష్టం. ఇప్పటికీ ఆ మూవీ చూస్తే అదే ఉత్సాహం, అదే ఎమోషన్ కలుగుతుంది. డైలాగ్స్, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్, ప్రభాస్ స్క్రీన్ ప్రెజెన్స్ అన్నీ కలిసినప్పుడు వచ్చే ఫీల్ మాటల్లో చెప్పలేనిది. ప్రభాస్ నటనలో సహజత్వం, గంభీరత, సింప్లిసిటీ అన్నీ సమానంగా కనిపిస్తాయి. యాక్షన్ సీన్స్‌లో పవర్‌ఫుల్‌గా కనిపిస్తూనే, భావోద్వేగ సన్నివేశాల్లో ఎంతో లోతుగా నటించగలగడం ఆయన ప్రత్యేకత. అందుకే ప్రభాస్ చేసిన చాలా సినిమాలు నాకు ఎంతో నచ్చుతాయి. 'బాహుబలి' వంటి సినిమాలతో ఆయన భారతదేశం గర్వపడే స్థాయికి ఎదగడం అభిమానిగా నాకు ఎంతో ఆనందంగా అనిపించింది. అంతటి స్టార్ అయినా కూడా వినయం, సరళతతో ఉండడం ప్రభాస్‌ను మరింత గొప్ప మనిషిగా నిలబెడుతుంది. ఆయన సినిమాల కోసం ఎంతకాలమైనా ఎదురు చూడగలిగే ఓ అభిమాని మనసు నాకు ఉంది.

## మగాడిపై జాలి పడేదెవ్వడు.. ఆకట్టుకుంటున్న సాంగ్



ప్రస్తుత ట్రెండ్‌కు తగ్గట్టుగా భార్యాభర్తల బంధాన్ని వివిధ కోణాల్లో టచ్ చేస్తూ తీస్తున్న చిత్రం 'పురుష:'. బత్తుల సరస్వతి సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బత్తుల కోటేశ్వరరావు నిర్మిస్తున్నారు. వీరు వులవల దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీతో పవన్ కళ్యాణ్ బత్తుల హీరోగా పరిచయం కాబోతున్నాడు. తాజాగా ఈ చిత్రం థీమ్ సాంగ్ .. 'జాలి పడేదెవ్వడు.. మగాడి మీద జాలి పడేదెవ్వడు' అంటూ సాగే పాటను రిలీజ్ చేశారు.
ఈ పాటను ఎం. ఎం. కీరవాణి అద్భుతంగా ఆలపించగా.. శ్రవణ్ భరద్వాజ్ ఇచ్చిన క్యాచీ ట్యూన్ శ్రోతల్ని ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. అనంత శ్రీరామ్ లిరిక్స్ సినిమా కథను వివరించేలా, కథనాన్ని అందరికీ ముందే చెప్పినట్టుగా ఉన్నాయి. ఎంతో ఫన్నీగా సాగిన ఈ లిరిక్స్ భార్యాభర్తల మధ్య బంధాన్ని వివరించాయి.

## సంగీత దర్శకుడిని మోసం చేయడం దారుణం



సోషల్ మీడియాలో ఫలానా ఆపద వచ్చిందని సెలబ్రిటీల సహాయం కోరేవాళ్ళు ఎందరో ఉంటారు. వాళ్ళు చెప్పుకున్న బాధ నిజమో కాదో కనుక్కుని తెలుసుకునేంత తీరిక అన్నిసార్లు ఉండదు. అందుకే సహాయం అందించడంలో తొందరపడితే అన్యాయంగా డబ్బు వృధా కావడం జరుగుతుంది. సంగీత దర్శకుడు జివి ప్రకాష్ కుమార్ కు ఇది అనుభవమయ్యింది. ప్రసన్న సందేశ్ అనే వ్యక్తి తన తల్లి చనిపోతే అంత్యక్రియలకు డబ్బులు లేవని ఆర్థిక సాయం కోరుతూ ట్వీట్ పెట్టాడు. ఆవిడ మృతదేహం ఫోటో కూడా ఉండటంతో జివి ప్రకాష్ గుడ్డిగా నమ్మేసి 20 వేల రూపాయలు ట్రాన్స్ ఫర్ చేశాడు. అసలు ట్విస్ట్ వేరే ఉంది.సదరు ఫోటో ఎక్కడిదా అంటూ అభిమానులు ఆరా తీస్తే అది రెండేళ్ల క్రితం చనిపోయిన ఒక పెద్దావిడదని ఏఆర్ సెర్చ్ లో దొరికేసింది. దీంతో అకారణంగా జివి ప్రకాష్ సొమ్ము దుర్మార్గుడి చేతికి చేరిందని ఫ్యాన్స్ కలత చెందుతున్నారు. ఇలా చేయడం వల్ల భవిష్యత్తులో నిజమైన బాధితులకు సాయం అందకుండా పోతుంది. కరోనా సమయంలో సోనూ సూద్ ఇలాగే వేలాది మందికి సహాయం చేశారు. వాళ్ళలో ఒరిజినల్ డూప్లికేట్ రెండు రకాలూ ఉన్నారు. ఇప్పుడిది క్రమంగా ఒక వైరస్ లా మారిపోవడంతో ఎవరు పడితే వాళ్ళు స్టార్లను దర్శకులను జాలి కథలు చెప్పి మోసం చేయడం పరిపాటి అయ్యింది. ఇకపై ఏదైనా ఫైనాన్షియల్ హెల్ప్ చేసేముందు ఒకటికి రెండుసార్లు చెక్ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇరవై వేలు జివి ప్రకాష్ కుమార్ కు పెద్ద మొత్తం కాకపోవచ్చు. కానీ అదే సొమ్ము కొందరి జీవితాలను నిలబెట్టొచ్చు. ఒకరి చదువుకు సాయపడవచ్చు. కానీ మోసగాడి అకౌంట్ లో పడ్డం వల్ల ఎంత దుర్వినియోగం అవుతోందో చెప్పనక్కర్లేదు.

## సీనియర్ హీరోయిన్ షాకింగ్ కామెంట్స్...!



టాలీవుడ్ యాక్టర్ శివాజీ దండోర ప్రీరిలీజ్ ఈవెంట్‌లో అందం చీరకట్టులో, ఒళ్లు కనిపించకుండా వేసుకునే బట్టల్లోనే ఉంటుంది. అలా కాకుండా అభ్యంతరకరంగా (సామాన్లు కనిపించేలా) బట్టలు వేసుకుంటే అందులో విలువేముంటుంది? అంటూ చేసిన కామెంట్స్ తీవ్ర దుమారం లేపిన విషయం తెలిసిందే.
ఈ కామెంట్స్‌పై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవడంతో ఇప్పటికే శివాజీ క్షమాపణలు కూడా తెలియజేశాడు. అలాగే ప్రెస్ మీట్ కూడా పెట్టి తన స్పీచ్‌పై పశ్చాత్తాపం వ్యక్తం చేశాడు శివాజీ. అయితే అతను చేసిన వ్యాఖ్యలకు కొంతమంది తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తుంటే మరికొంతమంది మాత్రం అతను చెప్పిన పాయింట్ కరెక్ట్ కానీ వాడిన భాష కరెక్ట్ కాదు అని అతనికి సపోర్టుగా నిలుస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా సీనియర్ హీరోయిన్ ఇంద్రజ కూడా ఈ ఇష్యూ పై స్పందించింది. జబర్దస్త్ వర్ష నిర్వహిస్తున్న కిస్సిక్ టాక్ షోకు తాజాగా ఇంద్రజ గెస్టుగా వెళ్లారు.
అక్కడ ఇదే విషయం గురించి ఆమెను వర్ష అడుగుగా ఆమె స్పందించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఆమె మాట్లాడుతూ.. 'నువ్వు ఒక డ్రెస్సు వేసుకుని పబ్లిక్‌లో వచ్చి లేదా సోషల్ మీడియాలో పెట్టినప్పుడు నీ డ్రెస్ కరెక్ట్ కానప్పుడు, అభ్యంతరకరంగా ఉన్నప్పుడు దాని గురించి కామెంట్స్ చేసే హక్కు, మాట్లాడే హక్కు వాళ్ళకి ఉంటుంది కదా. నేను చెప్పేది ఏంటంటే పబ్లిక్ డెకారమ్ అనేది ఒకటి ఉంటుంది. మనం ఇంట్లో వాళ్లతో, ఫ్రెండ్స్‌తో మాట్లాడినట్టు బయట పబ్లిక్‌లో మాట్లాడము..
మాట్లాడకూడదు. అక్కడ మనం ఒక డెకారమ్ మైంటైన్ చేయాలి. అలాగే కాస్ట్యూమ్స్ విషయంలో, వేసుకునే డ్రెస్సు విషయంలో కూడా ఒక కోడ్ ఉంటుంది. అలా కాకుండా ఇది నా ఇష్టం అనుకుంటే ఓకే కానీ నువ్వు ఎవరు అడగడానికి అని అనడానికి అక్కడ లేదు స్పేస్.. ఎందుకంటే పబ్లిక్‌లో వచ్చినప్పుడు కొంచెం డీసెంట్‌గా ఉండాలి. అలాగే శివాజీ గారు చెప్పిన పాయింట్ కరెక్ట్. కానీ వాడిన భాష చండాలం. మీరు ఇంట్లో మీకు కంఫర్టబుల్‌గా ఏమి వేసుకున్నా, ఎలా ఉన్నా ఎవ్వరూ అడగరు, తప్పుబట్టరు.

## ఇలాంటి గొప్ప అవకాశం వస్తుందని అస్సలు ఊహించలేదు



ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఇటీవల నిర్వహించిన ప్రతిష్టాత్మక 'అట్ హోమ్' రిసెప్షన్ వేడుకలో టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గతేడాది డిసెంబర్‌లో ప్రముఖ దర్శకుడు రాజ్ నిడిమోరును వివాహం చేసుకున్న తర్వాత సినిమాలతో పాటు వ్యక్తిగత జీవితాన్ని ఎంజాయ్ చేస్తున్న సామ్, ఈ వేడుకలో ప్రధాని నరేంద్ర మోదీ, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ వంటి ప్రముఖులతో కలిసి పాల్గొన్నారు. వివిధ రంగాలకు చెందిన దిగ్గజాలు హాజరైన ఈ కార్యక్రమంలో సమంత పాల్గొనడం ఆమె కెరీర్‌లో మరో అరుదైన గౌరవంగా నిలిచింది. ఈ విషయాన్ని తెలుపుతూ సామ్ తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఓ ఎమోషనల్ పోస్ట్‌ను పెట్టింది. తానొక సామాన్య స్థాయి నుంచి వచ్చి, ఇలాంటి గొప్ప వేదికపై నిలబడతానని ఎప్పుడూ ఊహించలేదని ఆమె పేర్కొన్నారు. ఎదుగుతున్న క్రమంలో తనకు సరైన దిశానిర్దేశం చేసేవారు లేరని, ఇలాంటి అద్భుతమైన కలలు కనడం కూడా అప్పట్లో తనకు చాలా పెద్ద విషయమని సామ్ వివరించారు. కేవలం కష్టాన్ని నమ్ముకుని పనిచేయడం వల్లే తనకు ఈ గౌరవం దక్కిందని, ఇలాంటి గొప్ప అవకాశం వస్తుందని అస్సలు ఊహించలేదని చెప్పింది. ఈ దేశానికి ఎప్పటికీ కృతజ్ఞురాలినని ఆమె ఎమోషనల్ అయ్యారు. ప్రస్తుతం సమంత షేర్ చేసిన ఈ ఫొటోలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. పెళ్లి తర్వాత తన సెకండ్ ఇన్నింగ్స్‌లో ఫుల్ ఫామ్‌లో ఉన్న ఆమె, వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉంటూనే తన పర్సనల్ లైఫ్ ఎదుగుదలతో అభిమానులకు స్ఫూర్తినిస్తున్నారు. కష్టపడితే ఏ స్థాయికైనా చేరుకోవచ్చని నిరూపించిన సమంతపై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## వరుస ఫ్లాప్స్.. అయినా క్రేజీ ఆఫర్స్ అందుకుంటున్న బ్యూటీ



'పెళ్ళి సందడి' చిత్రంతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన యంగ్ బ్యూటీ శ్రీలీల గురించి స్పెషల్‌గా చెప్పాల్సిన పనిలేదు. ఆ తర్వాత 'ధమాకా'తో మాస్ రాజా సరసన అదిరిపోయే స్టెప్పులేసి గ్లోబల్ స్థాయిలో పాపులర్ అయ్యారు. తెలుగులో టాప్ హీరోలందరి సరసన అవకాశాలు దక్కించుకుంటూ ఒకానొక సమయంలో 'బిజీయెస్ట్ హీరోయిన్'గా పేరు తెచ్చుకున్న శ్రీలీల కెరీర్ గ్రాఫ్ ప్రస్తుతం కాస్త ఒడిదుడుకులకు లోనవుతోంది. అలా తన అందం, అద్భుతమైన డ్యాన్స్‌తో టాలీవుడ్‌లో సెన్సేషన్ సృష్టించిన శ్రీలీల, ఇటీవల 'పరాశక్తి' సినిమాతో కోలీవుడ్‌లోకి అడుగుపెట్టారు. శివకార్తికేయన్ సరసన నటించిన ఈ చిత్రం భారీ అంచనాల మధ్య విడుదలైనప్పటికీ, కథనంలో లోపాల వల్ల బాక్సాఫీస్ వద్ద మిశ్రమ ఫలితాన్ని అందుకుంది. దీంతో తమిళంలో గ్రాండ్ ఎంట్రీ ఇవ్వాలన్న ఆమె ఆశలకు కొంత నిరాశ ఎదురైంది. 'పరాశక్తి' ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోయినా, శ్రీలీల క్రేజ్ మాత్రం తగ్గలేదు.

## నేను తప్పక అలా చేయాల్సి వచ్చింది...!



బిగ్‌బాస్ సీజన్–9 పూర్తి అయినప్పటికీ ఇప్పటికీ ఎంతోమంది ఇందులో పాల్గొన్న కంటెస్టెంట్స్ గురించి మాట్లాడుకుంటున్నారనడంలో అతిశయోక్తి లేదు. తొందరగా అయిపోయిందని కొందరు చాలా బాధపడిపోతున్నారు కూడా. ఇదిలా ఉంటే.. ఈ షోలో పాల్గొన్న కామనర్ మర్యాద మనీష్ అందరికీ సుపరిచితమే. ఇంట్లోకి వెళ్లి రెండో వారానికే ఎలిమినేట్ అయి బయటకు వచ్చేశాడు. కానీ నామినేషన్స్‌లో మళ్లీ లోపలికి వెళ్లి తనూజపై షాకింగ్ కామెంట్ చేశాడు. ముద్దు మాటలతో చెవిలో ముద్ద మందారం పూలు పెడుతుందని అన్నాడు. దీంతో ఆయనపై విమర్శలు వచ్చాయి.
అయితే ఫైనల్ ఎపిసోడ్‌లో తనూజ ఈ విషయంపై స్పందిస్తూ.. మర్యాత మనీష్ మాటలు తనను ఎంతగానో బాధించాయని చెప్పింది. తాను అతని నుంచి క్షమాపణలు కూడా కోరుతున్నట్లు చెప్పడంతో ఈ విషయంపై స్పందించిన మనీష్ ఇన్‌స్టాలో ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. "ప్రియమైన తనూజ పుట్టస్వామి మీ ఆట గురించి ఎక్కడ నుండి మొదలుపెట్టాలో, ఏం చెప్పాలో అర్థం కావడం లేదు. 105 రోజుల పాటు, ఇంత తెలివైన, అద్భుతమైన ఆట ఆడటం దాదాపు అసాధ్యం. కానీ మీరు అది చేసి చూపించారు.
మీరు ఉధృతంగా, బలంగా పోరాడారు. ఈ సీజన్‌లో నాకు ఇష్టమైన టాప్5ఆటగాళ్లలో మీరు ఎప్పుడూ ఉండేవారు. నేను కొన్నిసార్లు మీకు ఓటు కూడా వేశాను. నాకు చదరంగం అంటే చాలా ఇష్టం.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. RNI. NO: TELTEL/2023/88215